
# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం 14, అక్టోబర్ 2024 | 16 పేజీలు



2 లో..

# ఆగని బాంబుల.. మోతే

## నిద్రావస్థలో జోగుతున్న నియంత్రణ మండలి

గాలిలో కలుస్తున్న నిండు ప్రాణాలు

సామర్థ్యాలు పెంచి ఓవర్‌లోడ్‌లతో రవాణా

క్షేత్రస్థాయి పరిశీలనలు చేయకుండానే ఎన్‌వోసీ

నిబంధనలకు తూట్లు పొడుస్తున్న క్వారీలు, క్రషర్‌లు

**భువనగిరి, ప్రభాతవార్త :** అక్రమ క్వారీల్లో యథేచ్ఛగా మైనింగ్ మాఫియా బాంబుల మోతలను మోగిస్తూనే ఉన్నాయి. దొడ్డి దారిన పేలుడు పదార్థాలను దిగుమతి చేసుకుని క్రషర్ మిల్లుల్లో అక్రమంగా నిల్వ చేసుకుని అనుమతులు లేని క్వారీలలో బ్లాస్టింగ్ చేస్తుండడంతో ఎప్పుడు ఏ ఉపద్రవం ముంచు కొస్తుందోనని క్వారీలకు సమీపంలోని పల్లె ప్రజానీకం తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. యాదాద్రి జిల్లా పరిధి లోని బొమ్మల రామారం, పోచంపల్లి, చౌటుప్పల్, తుర్కపల్లి మండలాల్లో గత కొంత కాలంగా అక్రమంగా నిర్వహిస్తున్న మైనింగ్‌లో సంబంధిత అధికారుల నుంచి అనుమతులు పొందకుండానే భారీ ఎత్తున బ్లాక్‌మార్కెట్ ద్వారా పేలుడు పదార్థాలను దిగుమతి చేసుకుని తమ వ్యాపారాలను మూడు పువ్వులు, ఆరు కాయలుగా కొనసాగిస్తూ జిల్లాలో ఖనిజ సంపదను విధ్వంసం సృష్టిస్తూ ప్రభుత్వ రాయల్టీకి ఎగనామం పెడుతున్నారు.

వాస్తవంగా ప్రభుత్వం నుంచి అనుమతి పొందిన ప్రదేశంలో నియమ నిబందనల మేరకు బ్లాస్టింగ్ నిర్వహించాల్సిన మైనింగ్ నిర్వహకులు మరోచోట అధికారుల కండ్లు గప్పి గుట్టలను తోలుస్తూ అటు రాయల్టీని, ఇటు నిబంధనలకు విరుద్ధంగా బాంబులను వినియోగిస్తే నియంత్రణ చేయాల్సిన నియత్రణ మండలి అధికారుల కళ్ళుకప్పి బాహటంగానే క్వారీలు నిర్వహిస్తున్నారు. మైనింగ్ లీజుకు తీసుకున్న యజమాని ఖనిజ తవ్వకాలు చేపట్టే సమయంలో బ్లాస్టింగ్ చేస్తే తప్పక రెవెన్యూ అధికారులకు సమాచారం ఇవ్వాలి. ప్రతి మైనింగ్ లీజు దారుడికి ఎక్స్‌ప్లోజివ్ లైసెన్స్ ఉండాలి. లేదా ఎక్స్‌పోజీవ్ లైసెన్స్ దారుడితో వర్క్ ఆర్డర్ అగ్రిమెంట్ ఉండాలి. అనుభవజ్ఞులైన కార్మికులతో మైనింగ్ తవ్వకాలకు రంధ్రాలు (గతాలు) వేయించాలి.



# వైభవంగా దుర్గామాత శోభా యాత్ర

వివరాలు లోపలి పేజీల్లో..

## ముగిసిన దేవి నవరాత్రులు

### భక్తిశ్రద్ధలతో షమీ పూజలు

దసరా పర్వదిన వేడుకలు ఘనంగా భక్తిశ్రద్ధలతో జరుకున్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా విజయదశమి నిర్వహించారు. దేవదానవులు పాల సముద్రాన్ని మదించినప్పుడు అమృతము జనించిన శుభ ముహూర్త దినమే విజయదశమి. కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు ఒకచోట కలుసుకొని ఆనందోత్సహాలతో దసరా పర్వదిన వేడుకలను జరుపుకున్నారు. ఒకరి నొకరు పలకరించుకొని దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు.



వివరాలు లోపలి పేజీల్లో..





# పెరిగిన.. సన్నాల సాగు

## బోనస్ ప్రకటనతో సన్నాల సాగుపై రైతుల ఆసక్తి

2 లో..

- వేరువేరుగా కొనుగోలు కేంద్రాల ఏర్పాటు
- మండల స్థాయిలో అధికారులతో కమిటీలు
- ఫిర్యాదులకు కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్‌లు
- సన్నాల గుర్తింపునకు గ్రైన్‌కాలీపర్ పరికరం
- మద్దతు ధర ప్రకటించిన ప్రభుత్వం

రాష్ట్రప్రభుత్వం సన్నరకం వరి సాగు చేసే క్వింటాకు 500 రూపాయలు బోనస్ ఇస్తామని ప్రకటించిన నేపద్యంలో ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా అధిక ఎకరాల్లో సన్నరకం వరి సాగు చేశారు. ప్రభుత్వం ఈ వానాకాలం నుండే బోనస్ ఇచ్చేందుకు నిర్ణయించడంతో పెద్దఎత్తున రైతులు సన్నరకం సాగు శ్రీకారం చుట్టిన సంగతి తెలిసిందే. సన్నరకం ధాన్యంపై అనుమానాలు కలుగుతే నిర్ధారించేందుకు మైక్రోమీటర్‌ను ఉపయోగిస్తారు మరో నెల రోజుల్లో వానాకాలం వరి ధాన్యం చేతికొచ్చే అవకాశ ఉండడంతో కొనుగోళ్లకు అధికారులు ఇప్పటినుంచి చర్యలు చేపట్టారు. ఎక్కడ సమస్యలు ఏర్పడకుండా ఉండేందుకు ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. రెండురకాల ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. సన్నరకం, దొడ్డురకం దాన్యం కొనుగోలుకు వేరువేరు కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు ప్రణాళికను సిద్ధం చేసి కార్యాచరణను అమలు చేయనున్నారు.

ప్రభాతవార్త, సూర్యాపేట

# పెరిగిన సన్నాల సాగు

(మొదటి పేజీ తరువాయి..)

ధాన్యం కొనుగోళ్లలో సమస్యలు వస్తే పరిష్కరించేందుకు మండల స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేశారు. తాసిల్దార్, ఎంపీడీవో, ఎస్సై, ఏఈఓలు, ఐకెపి ఏపిఎంలు, ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘా అసిస్టెంట్ రిజిస్ట్రార్లు, సీఈఓలు , మెప్మా అధికారులు ఈ కమిటీల్లో సభ్యులుగా ఉంటారు. కమిటీల సభ్యులకు ఇప్పటికే జిల్లా కేంద్రాల్లో అవగాహన సదస్సులు నిర్వహించారు. సూర్యాపేట జిల్లాలో ఈ వానాకాలం 93,188 ఎకరాల్లో సన్నరకం, 3,79,746 ఎకరాల్లో దొడ్డురకం మొత్తంగా 4,72,934 ఎకరాల్లో వరిసాగు చేశారు. నల్గొండ జిల్లాలో సన్నరకం 2,68,778 ఎకరాల్లో, దొడ్డురకం 2,41,404 ఎకరాల్లో మొత్తంగా 5,10,182 ఎకరాల్లో వరి సాగు చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో సన్నరకం 31,961 ఎకరాల్లో, దొడ్డురకం 2,27,537 ఎకరాల్లో మొత్తంగా 2,59,498 ఎకరాల్లో వరిసాగు చేశారు. అదేవిధంగా సూర్యాపేట జిల్లాలో సన్నరకం, దొడ్డురకం దాన్యం ఈ వానాకాలంలో 3,70,226 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అధికారులు అంచనా వేశారు. నల్గొండ జిల్లాలో 7,50,000 మెట్రిక్ టన్నుల ధాన్యం, యాదాద్రి భువనగిరి జిల్లాలో 4,32,363 మెట్రిక్ టన్నుల సన్నరకం, దొడ్డురకం ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేశారు. ఈ ధాన్యం కొనుగోలుకు కొనుగోలు కేంద్రాలను సిద్ధం చేస్తున్నారు. సూర్యాపేట జిల్లాలో 206 ధాన్యం కొనుగోలు కేంద్రాలు, నల్గొండ జిల్లాలో 375, యాదాద్రి భువనగిరి జిల్లాలో 290 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేలా ప్రణాళికను రూపొందించి సిద్ధం చేశారు. సన్నరకం, దొడ్డురకం దాన్యం వేరువేరుగా కొనుగోలు చేసేందుకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. తేమ కొలిచే ధాన్యం శుద్ధి చేసే యంత్రాలు, గన్ని సంచులతో పాటు అదనంగా పట్టాలు, సన్నరకం ధాన్యం కొలిచే మైక్రోటీరీను ఏర్పాటు చేయనున్నారు. ధాన్యం పెరుగుతే కేంద్రాలను కూడా పెంచుతారు. వచ్చే ధాన్యాన్ని బట్టి కేంద్రాలను కూడా పెంచుతారు. వచ్చే ధాన్యాన్ని బట్టి కేంద్రాలను పెంచే అవకాశం ఉంది. అదనపు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు కమిటీ సభ్యులతో చర్చించి నిర్ణయిస్తారు. ధాన్యం కొనుగోలు, పైకం చెల్లించే విషయంలో సమస్యలు ఉంటే ఫిర్యాదు చేసేందుకు కలెక్టరేట్ కార్యాలయాల్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసేందుకు నిర్ణయించారు. జిల్లా స్థాయి అధికారులు ఎప్పటికప్పుడు ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేయనున్నారు. పరిస్థితిని సమీక్షించి సమస్యలు ఉంటే పరిష్కారానికి చర్యలు తీసుకుంటారు. ఎలాంటి అక్రమాలకు తావివ్వకుండా కమిటీల పర్యవేక్షణలో ధాన్యం కొనుగోలుకు చర్యలు తీసుకుంటున్నారు. రైతులు పచ్చి ధాన్యము లేకుండా గ్రామాల్లో వ్యవసాయ శాఖ అధికారులు అవగాహన కల్పించాలి. వ్యవసాయ శాఖ నిర్దేశించిన 33 రకాలలో మేలు మీ రకమైన హెచ్ఎంటి, జైశ్రీరామ్, బిపిటి తదితర రకాలను రైతులు పెద్ద ఎత్తున సాగు చేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఈసారి సన్నాల్ల సాగు పెరిగింది. ప్రభుత్వం ధాన్యానికి మద్దతు ధర ప్రటించింది. గ్రేడ్ ఏ రకానికి క్వింటాలకు 2,320 రూపాయలు, సాధారణ రకాలకు 2,300 రూపాయలు నిర్ణయించారు. సన్న రకానికి 500 రూపాయలు బోనస్ కలుపుకుంటే క్వింటాలుకు 2,800 రూపాయలు చెల్లించనున్నారు. వ్యవసాయ శాఖ 33 రకాల సన్నాలను గుర్తించి వాటికే బోనస్ ఇచ్చేందుకు నిర్ణయించింది. అదేవిధంగా బియ్యం గింజ పొడవు ఆరు మిల్లీమీటర్లు, వెడల్పు రెండు మిల్లీమీటర్లు కన్నా తక్కువగా ఉన్న ఇతర రకాలను కూడా సన్నాలుగా గుర్తిస్తారు. బియ్యం గింజ పరిమాణాన్ని గుర్తించడానికి గ్రైన్ కాలీపర్ యంత్రాలను వినియోగిస్తారు. కొనుగోలు కేంద్రాలకు అవసరమైన గ్రైన్ కాలిపర్లను కొనుగోలు చేసినట్లు అధికారులు పేర్కొంటున్నారు. రాష్ట్రంలో 7,185 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. రాష్ట్రంలోఈ వానాకాలం 60.8 లక్షల ఎకరాల్లో వరి సాగు చేశారు. మొత్తంగా 146.70 బట్టి టన్నుల దిగుబడి వస్తుందని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. 91 లక్షల టన్నుల మేర ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తుందని 50 లక్షల టన్నుల మేర సన్నధాన్యం వచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఏది ఏమైనప్పటికి ఈ వానాకాలం ధాన్యం కొనుగోలుకు అధికారులు ముందస్తుగా చర్యలు తీసుకొని రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నారు.



## మున్సిపల్ కార్మికులకు బట్టలు దుప్పట్లు పంపిణీ

*ఖమ్మం కార్పొరేషన్, అక్టోబర్ 13, ప్రభాతవార్త:*

నగరంలో 48వ డివిజన్‌లో కార్పొరేటర్ గోవిందమ్మ రామారావు వారి కుమారులు డాక్టర్ లక్ష్మణ్, తోట రమేష్ ఆధ్వర్యంలో ఆదివారం సుమారు 100 మంది కార్మికులకు దుప్పట్లు, బట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడతూ 48వ డివిజన్‌లో వరద ముప్పులో గురైన ఇండ్లలో ఉన్న బురదను చెత్తను తొలగించడంలో మున్సిపాలిటీ కార్మికుల పాత్ర మరవలేనిదని వారు తెలిపారు. వారు చేసిన శ్రమకు ఎంత ఇచ్చినా తక్కువేనని వారు అన్నారు. భవిష్యత్తులో కార్మికులకు ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా ముందుంటామని వారు తెలిపారు. భవిష్యత్తులో ఎఆలంటి అవసరం ఉన్న డివిజన్ ప్రజలకు సహకారాలు అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ లీడర్ తోట రమేష్, వంగాల వెంకట్, ఎస్‌కె.బాబా సిహెచ్ కృష్ణ, కృష్ణ నాయక్, పిట్టల ప్రవీణ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఈశ్వర్ జువెల్లర్స్‌ని ప్రారంభించిన కమర్తపు మురళి దంపతులు

*ఖమ్మం అర్బన్,అక్టోబర్ 13,ప్రభాతవార్త:*



నగరంలో రోటరీనగర్‌లోని పెరుమాళ్ల పెట్రోల్‌బంక్ పక్కన ఈశ్వర్ జువెల్లర్స్ షోరూంను తెలంగాణ పద్మశాలి సంఘ రాష్ట్ర అధ్యక్షులు కార్పొరేటర్ కమర్తపు మురళి దంపతులు, 12వ కార్పొరేటర్ చిరుమామిళ్ల లక్ష్మీ నాగేశ్వరరావు దంపతులు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కమర్తపు మురళి మాట్లాడుతూ ఈశ్వర్ జువెల్లర్స్‌లో వెండి, బంగారు, డైమండ్స్ అభరణములు మంచి నాణ్యత కలిగి కొత్త కొత్త మోడల్స్‌తో ఉన్నాయని అంతేకాక వీరు మంచి స్కీమ్స్ కూడా పెట్టారన్నారు. ఈ సదవకాశాన్ని ఖమ్మం ప్రజలు వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో షోరూం ప్రొపైటర్ తురికేపల్లి సుజాత, తురికేపల్లి లత, శరబలింగం గుండారపు రమ్య, గూడూరు వరుణ్, మహేష్‌లు పాల్గొన్నారు.

# అక్రమ క్వారీల్లో ఆగని బాంబుల మోతలు

(మొదటి పేజీ తరువాయి..)

బ్లాస్టింగ్ చేసే సమయంలో 4 సెన్, మైన్ మెట్, బ్లాస్టర్ ఆధ్వర్యంలో పేల్చివేతలు నిర్వహి ంచాలి. సంబంధిత మండల రెవెన్యూ అధికారు లకు సమాచారం ఇస్తే రెవెన్యూ ఇన్స్పెక్టర్, లేదా సమాన అర్హత కలిగిన రెవెన్యూ అధికారి ఏ మోతాదులో బ్లాస్టింగ్ చేస్తున్నారో పరిశీలించి రికార్డు చేయాలి. బ్లాస్టింగ్ సమయంలో రెండు కిలోమీటర్ల మేరకు జనసంచారం లేకుండా కట్టడి చేయాలి. ఈ నిబంధనలు మెజార్టీ మైనింగ్, క్వారీలు క్రషర్‌లలో అమలు కావడం లేదు. అంతేకాకుండా బ్లాస్టింగ్ అనుమతులు ఉన్నా గనుల వద్ద పేలుడు పదార్థాల భద్రత, కార్మికుల భద్రతపై కార్మిక శాఖ తరుచూ తనిఖీలు చేయాలి. ఆ దిశగా చర్యలు శూన్యమనే విమర్శలు ఉన్నాయి. ఫలితంగా బొమ్మలరామారం, చౌటుప్పల్, పోచంపల్లి మండలాల్లో క్వారీల్లో జరిగే బ్లాస్టింగ్ పేల్చివేతల్లో అనేకమంది నిండు ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు సైతం లేకపోలేదు. ఈ పరిస్థితులు తరుచూ చోటు చేసుకుంటున్న పోచంపల్లి మండలంలో దేశ్‌ముఖ్, పిల్లాయిపల్లి, జుబ్లాక్‌పల్లి, జూలూరు, చౌటుప్పల్ మండలాల్లో మల్కాపురం, కాగితపురం, పీ.ఏ.పల్లి, చిన్నకొండూరులతో పాటు బొమ్మలరామారం మండలంలో అనేక గ్రామాల్లో పుట్టగొడుగుల్లా క్వారీలు, క్రషర్ మిల్లులు పుట్టుకొస్తూనే ఉన్నాయి. నిబంధనలకు తూట్లు పొడుస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న అక్రమార్కులపై కొరడా జలిపించాల్సి న మైనింగ్ శాఖ మాత్రం కోట్లల్లో ఖనిజ సంపద మూలంగా రాయల్టీ ప్రభుత్వ ఖజానాలో చేరుతున్నట్లు తప్పుడు గణాంకాలు చేరవేస్తుందన్న ఆరోపణలు ఉన్నాయి. వాస్తవంగా జీవోఎంఎస్ నెంబర్ 23 ప్రకారం ఏ ప్రభుత్వ ఇంజనీరింగ్ పనులు చేపట్టిన అందులో సీనియరైజ్ చార్జీ జిల్లా మినరల్ ఫౌండేషన్ కమిటీకు డిడెక్షన్ చార్జీల కింద మినహాయించి జమ చేసిన డబ్బులనే మైనింగ్ రాయల్టీ ఖజానాలో వసూలు అయినట్లు పేర్కొంటుడడం గమనార్హం. ఒకవైపు ప్రభుత్వం అనుమతి పొందిన ప్రదేశాలలో కాకుండా ఇతర ప్రభుత్వ భూములను ఆక్రమించుకుని ఖనిజ సంపదను అడ్డగోలుగా దోచేస్తున్న అక్రమార్కులపై క్షేత్రస్థాయిలోకి వెళ్లి సర్వే బృందాలతో సర్వే చేయించి రాయల్టీని ఎగవేస్తున్న అక్రమార్కులు ఉపేక్షించకుండా శాఖ పరమైన చర్యలు తీసుకోవాల్సిన అధికారులు జిల్లాలో ఎక్కడ క్వారీలను తనిఖీలు చేసి సమగ్రమైన నివేదికను రూపొందించిన దాఖలాలు కనిపించడం లేదు. ఇప్పటికైనా అటు పోలీసు అధికార యంత్రాంగాన్ని బురిడి కొట్టిస్తూ బ్లాక్ మార్కెట్ ద్వారా దొడ్డి దారిన పేలుడు పదార్థాలను నిల్వ చేసి పేద ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్న అక్రమ క్వారీల నిర్వాహకులపై అటు పోలీసు యంత్రాంగం కానీ, ఇటు కాలుష్య, మైనింగ్, రెవెన్యూ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ఎటువంటి ఒత్తిళ్లకు తావు ఇవ్వకుండా నిష్పక్షపాతంగా క్షేత్రస్థాయిలో తనిఖీలు చేసి ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టకుండా ఏ మేరకు నిలువరించగలుగుతారో వేచి చూడాల్సిందే.

# ఇందిరా డెయిరీని చాలా పకడ్బందీగా నిర్వహిస్తాం

### ప్రతి పైసా మహిళా సభ్యులకే చెందేవిధంగా ప్రాజెక్టును రూపకల్పన చేశాం : డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

*ఎర్రుపాలెం, అక్టోబర్ 13, ప్రభాతవార్త:*

మధిర నియోజకవర్గంలోని ఎర్రుపాలెంలో విజయదశమి రోజున మొదలిపెట్టిన ఇందిరా మహిళా డెయిరీ ప్రాజెక్టు విజయవంతమైందని, దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రమైన ఎర్రుపాలెంలో పాలశీతలీకరణ కేంద్రం, ఇందిరా డెయిరీ యూనిట్‌ను భట్టి విక్రమార్క ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ మొత్తం మహిళలతో నిర్వహించే ఇందిరా మహిళా డెయిరీ పరిశ్రమను సందర్శించటానికి దేశంలోని ఇతర రాష్ట్రాల నుంచి అధికారులు, మహిళా సంఘాల సభ్యులు క్యూకడతారన్నారు. ఇందిరా మహిళా డెయిరీ ఏర్పాటుతో మధిర నియోజకవర్గంలోని స్వయం సహాయక సంఘాల సభ్యులను వ్యాపారవేత్తలుగా ప్రజాప్రభుత్వం తయారుచేయబోతుందన్నారు. మహిళలతో కోపరేటివ్ సొసైటీని ఏర్పాటుచేసి ఇందిరా మహిళా డెయిరీని చాలా పకడ్బందీగా నిర్వహిస్తామని స్పష్టం చేశారు. పాల ఉత్పత్తి, పాలసేకరణ, పాల అమ్మకాల ద్వారా వచ్చే ప్రతి పైసా మహిళా సభ్యులకే చెందేవిధంగా ప్రాజెక్టును రూపకల్పన చేశామన్నారు. పాల ఉత్పత్తి చేయడానికి నియోజకవర్గంలో ఉన్న స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులకు ప్రభుత్వం రెండు గేదెలను పంపిణీ చేస్తుందని పేర్కొన్నారు. మండలంలో ఉన్న నిరుద్యోగులను ఎంపిక చేసుకొని వారికి కార్పొరేషన్ల ద్వారా రుణాలు ఇప్పించి గేదెలకు కావల్సిన ఎండు, పచ్చిగడ్డి దాణాను ఇంటింటికి సరఫరా చేయిస్తామన్నారు. పశువులకు కావల్సిన మందులను పంపిణీ చేయడంతోపాటు అత్యవసర సమయాల్లో పశువులకు వైద్యసేవలందించేందుకు ప్రతి మండలంలో అంబులెన్స్‌లను ఏర్పాటుచేస్తామని తెలిపారు. ప్రతి గేదెకు హెల్త్‌కార్డు ఏర్పాటుచేయించి సక్రమంగా వైద్యం అందేవిధంగా చర్యలు చేపడతామన్నారు. దృఢ సంకల్పంతో మీరందరూ సమిష్టిగా పనిచేస్తే ఈ ప్రాజెక్టు విజయాన్ని ఎవరూ ఆపలేరని, విజయం మీకే చెందుతుందని ఈ డెయిరీ ఏర్పాటు ద్వారా మీ కుటుంబాలు ఆర్థిక పరిపుష్టిగా ఉన్నతంగా ఎదగడానికి దోహదపడుతుందని, మీ పిల్లలకు ఉజ్వలమైన భవిష్యత్తును మీరే అందించవచ్చునని చెప్పారు. ఉమ్మడి ఏపీలో డిప్యూటీ స్పీకర్‌గా ఉన్నప్పుడు 2010లో ఈ ప్రాజెక్టు గురించి తాను ఆలోచన చేశానని, 2011-12వ సంవత్సరంలోఈ ప్రాజెక్టును ప్రజల ముందుకు తీసుకువచ్చానని, గుజరాత్ రాష్ట్రంలోని అమూల్, ముల్కనూర్ డెయిరీ పరిశ్రమలకు నియోజకవర్గం నుంచి మహిళలను పెద్ద ఎత్తున పంపించి అధ్యయనం చేయించటం జరిగిందన్నారు.

## జిమ్‌సెంటర్‌ను ప్రారంభించిన ఆర్జేసి కృష్ణ

*ఖమ్మం అర్బన్, అక్టోబర్ 13, ప్రభాతవార్త:*

నగరంలోని గొల్లగూడెం రోడ్‌లో ఏర్పాటు చేసిన ఫిట్‌నెస్ హేవన్ జిమ్ సెంటర్‌ను డిసిసిబి మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, సుడా మాజీ చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్‌తో కలిసి ఎస్‌బిఐటి ఆర్జేసి విద్యా సంస్థల అధినేత గుండాల కృష్ణ ఆదివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ జిమ్ సెంటర్ శారీరక దారుఢ్యంతో మానసిక దారుఢ్యం అనుసంధానంగా ఉంటుందని, అందుకే ప్రతి ఒక్కరూ శారీరక దారుఢ్యం పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. జిమ్ సెంటర్ ద్వారా ఆరోగ్యం పెంచుకోవాలని సూచించారు. ఈ జిమ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన వివిధ రకాల పరికరాలు మన శరీరంలోని అణువణువును కదిలింపచేసి ఆరోగ్యాన్ని పెంచుతాయన్నారు. జిమ్ సెంటర్‌ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. నిర్వాహకులు గుండాల అఖిల్ మాట్లాడుతూ ఈ సెంటర్‌లో వ్యక్తిగత శిక్షణ ఇవ్వబడుతుందని వారు తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో కొండూరు గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ మృతి

## ..ఎదురెదురు బైక్‌లు ఢీకొనడంతో ప్రమాదం



**మర్రిగూడ,13అక్టోబర్,ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని దోర్నాలబావి మూలమలుపువద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో కొండూరు ఫీల్డ్ అసిస్టెంట్ జర్పుల బిచ్చా నాయక్ (35) అక్కడికక్కడే మృతి చెందారు.వివరాల ప్రకారం ..తూర్పు తండాకు చెందిన బిచ్చా నాయక్ ద్విచక్రవాహనంపై శనివారం సాయంత్రం మండల కేంద్రానికి వస్తుండగా దోర్నాలబావి మూలమలుపువద్ద కొండూరు గ్రామానికి చెందిన దుబ్బ శివ టూవీలర్‌పై మర్రిగూడ నుండి కొండూరుకు వెళుతూ ఉన్న క్రమంలో రెండు బైక్‌లు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ఘటనలో తీవ్రగాయాలైన బిచ్చానాయక్ అపస్మారక స్థితిలో వెళ్లాడు. గమనించినివారు వెంటనే మర్రిగూడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు ధృవీకరించినట్లు తెలిపారు. ఆయన మరణవార్తతో బంధు వులు, పెద్ద ఆసుపత్రికి తరలిచ్చారు..కాగా బిచ్చా నాయక్ మృతికి శివ కారణమంటూ మృతదేహంతో ఆంధోళన చేపట్టాలని గిరిజనలు పెద్దఎత్తున తరలి వెళుతుండగా, మర్రిగూడ ఎస్ఐ రంగారెడ్డి వారిని వారించి తిరిగి ఆసుపత్రికి మృతదేహాన్ని తరలించారు.

# శరణము కోరితి అమ్మా భవాని



## ...కన్నుల పండుగగా దుర్గామాత శోభయాత్ర

## ..అమ్మవారి ముక్కుపుడక వేలంలో రూ. 2,17వేలతో చెట్టిమళ్ల ప్రశాంత్ సొంతం

**చింతపల్లి,13అక్టోబర్,ప్రభాతవార్త:** దసరా వచ్చిందంటే జగన్మాతను కొలవనివారు ఉండరు. అమ్మ విగ్రహం కనిపించని వీధి ఉండదు.ఎక్కడ చూసినా ,ఎటు చూసినా అమ్మభక్తులే.జనని శివకామిని ...జయశుభకారిని ,విజయరూపిణి ,అమ్మలగన్న అమ్మవు నీవే అఖిల జగాలకు అమ్మలగన్న అమ్మవు నీవే ..నీ చరణములే నమ్మితినమ్మ అమ్మా భవాని అంటూ ఎర్రటి దుస్తులు ధరించి భవానీ మాల ధరించి 9 రోజులు అమ్మను నిష్టగా కొలుస్తారు. ఇందులో భాగంగా ఆడమగ తేడా లేదు. మంత్రుల, ఎమ్మెల్యేలు, చిన్నలు, పెద్దలు,మహిళలు అందరూ అమ్మ సేవలో తరిస్తారు. చింతపల్లి మండలంలో శరన్నవరాత్రులు ముగింపు సందర్భంగా దుర్గామాత శోభాయాత్రను ఆదివారం ఘనంగా నిర్వహించారు.మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన దుర్గామాతకు 9 రోజులు ఒక్కోరోజు ఒక్కో అలంకారంలో దర్శనమిచ్చిన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం శోభాయాత్రకు బయలు దేశారు. వాయిద్యాలు, కోలాటాలు,నృత్యాల నడుమ పురవీధుల గుండా ఊరేగించి నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. ఈ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నిర్వహించినవేలంపాటలో లడ్డూను వాస భిక్షం రూ.37 వేలకు ,కలశం కుంభం శ్రీనివాస్‌రెడ్డి రూ.20 వేలకు దక్కించు కోగా, అమ్మవారి ముక్కుపుడక చెట్టిమళ్ల ప్రశాంత్ రూ.2,17000లకు దక్కించుకున్నారు. అమ్మవారి మొదటిరోజు చీరను నాళ్ల శివకుమార్ 25వేలకు,రెండవ చీర చెట్లపల్లి సత్యనారాయణ రూ.23వేలకు,3వ చీర గోవిందు చక్రం రూ.24వేలకు, నాల్గవ చీర కంచుకట్ల సాయి రూ.27వేలకు ,5వ చీర భోగరాజు సుదర్శన్ నూ.26వేలు,ఆరవ చీర చిట్టిమాళ్ల ప్రశాంత్ 32వేలు,ఏడవ చీరను చెనమోని అబ్బయ్య రూ.22 వేలు,ఎనిమిదవ చీర బోడ వెంకటయ్యరూ.34 వేలు,9వరోజు చీరను కదారి సైదులు రూ.25వేలు,పదవ చీరను కుకూడాల వెంకన్న రూ .28వేలకు వేలంలో దక్కించుకుని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు.వారిని కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.



# సోమవారం నాటికి జిల్లాలో గుర్తించిన 325 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

## ఆర్డివోలు తహసీల్దార్‌లను ఆదేశించిన అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్

**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త** ఆదివారం ఆయన ధాన్యం కొనుగోలు కేంద్రాల విషయమై జిల్లాలోని ఆర్డివోలు, తహసీల్దార్లు, పౌరసరఫరాలు, వ్యవసాయ, మార్కెటింగ్ తదితర శాఖల అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వానకాలం పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసెందుకు నల్గొండ జిల్లాలో (375) ధాన్యం కోనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందని అయితే మొదటి విడతన (325) కొనుగోలు కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు చేసి ప్రారంభించేందుకు చర్యలు చేపట్టడం జరిగిందని గతంలో నిర్ధేశించిన మేరకు సోమవారం లోగా సాయంత్రం లోగా (325)కు (325) ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎట్టి పరిస్థితులలో ప్రారంభించాలని ఆదేశించారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో గన్ని బ్యాగులతో పాటు అవసరమైన టార్పాలిన్లు(4) తూకం కొలిచే యంత్రాలు (2) తేమ కొలిచే యంత్రాలు, రైతులు వేచి ఉండేందుకు టెంట్, కుర్చీలు, తాగునీరు, విద్యుత్ సరఫరా వంటి అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. ఈ విషయంలో ఆర్డివోలు, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ప్రత్యేకించి చొరవ తీసుకోవాలని ఆయన కోరారు. ఆదివారం నాటికి అన్ని మండల కేంద్రాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు పూర్తి కావాలని సోమవారం సాయంత్రం లోపు అన్ని చోట్ల ధాన్యం కొనుగోలు కేంద్రాలతో పాటు కొనుగోళ్లు సైతం ప్రారంభించాలని చెప్పారు. రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఇదివరకే నల్గొండ సమీపంలోని ఆర్జాల వావి వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందని ఆర్జాల బావి కొనుగోలు కేంద్రం ద్వారా ఇప్పటివరకే (100) మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు ఆయన వెల్లడించారు. డిఎస్ఓ వెంకటేశ్వర్లు, ఆర్‌డిఓలు, తహసీల్దార్లు, డిపిఎంలు, ఏపిఎంలు, సహకార శాఖ అసిస్టెంట్ సబ్ రిజిస్ట్రార్లు, మార్కెటింగ్, వ్యవసాయ తదితర శాఖల అధికారులు ఈ టెలికాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు.

# బెతవోలులో ఘనంగా తెపోత్సవం

**చిలుకూరు, అక్టోబర్ 13 ప్రభాతవార్త :** మండలంలోని బెతవోలు గ్రామంలోని శ్రీ కనకదుర్గమ్మ ఆలయ కమిటీ ఆద్వర్యంలో దసరాపండుగ సందర్భంగా శనివారం చెరువు యందు ప్రతి సంవత్సరం మాదిరిగా తెపోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ముందుగా ఆలయ అర్చకులు లక్ష్మప్ప చేతులమీదుగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. విజయదశమి పండుగా సందర్భంగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని దుర్గామాతకు పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి తెపోత్సవన్ని తిలకించి ప్రజలకు దసరా శూబాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వహకులు మోదుగు కృష్ణారెడ్డి, బ్రహ్మారెడ్డి, బుట్టల వీరయ్య, తదితురున్నారు.



# నేరాలు-దారుణాలు

## విద్యుదాఘతంతో యువకుడు మృతి

*చిట్యాల రూరల్, అక్టోబర్ 13, ప్రభాతవార్త :*



వరికోత మిషన్‌కు విద్యుత్ తీగలు తగలడంతో విద్యుదాఘాతమై యువకుడు మృతి చెందిన ఘటన చిట్యాల మండలంలోని సుంకెనపల్లి గ్రామంలో ఆదివారం జరిగింది. గ్రామస్తులు, చిట్యాల ఎస్ఐ నకిరేకంటి ధర్మా తెలిపిన వివరాలు ప్రకారం సుంకెనపల్లి గ్రామానికి చెందిన అవిశెట్టి శంకరయ్య రెండో కుమారుడు అవిశెట్టి వినయ్ (17) వరికెత మిషన్‌పై సహాయకుడిగా వెళ్లాడు. ఆదివారం గ్రామంలోని ఓ రైతుకు చెందిన వ్యవసాయ పొలంలో వరిచేను కోస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు ఆ ప్రాంతంలోని విద్యుత్తు తీగలు వరికోత మిషన్‌కు తగిలాయి. దీంతో వరికోత మిషన్‌పై ఉన్న డ్రైవర్ ఆవుల అనిల్ వెంటనే గమనించి వినయ్‌ను కిందకి దూకమని చెబుతూ తాను కూడా కిందికి దూకాడు. వినయ్ కూడా దూకేందుకు ప్రయత్నిస్తూ క్రమంలోనే విద్యుదాఘాతానికి గురై ఒక్కసారిగా కిందపడిపోయాడు. స్థానికులు చికిత్స నిమిత్తం వినయ్‌ను చౌటుప్పల్‌లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందాడు. మృతుడి తండ్రి శంకరయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# ఘనంగా దసరా పర్వదిన వేడుకలు

*నడిగూడెం,అక్టోబర్13,ప్రభాతవార్త :*



మండల కేంద్రమైన నడిగూడెం చుట్టుపక్కల గ్రామాలలో దసరా పర్వదిన వేడుకలు అత్యంత ఘనంగా భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేపట్టారు. ఆయుధ పూజలు నిర్వహించారు. జమ్మిచెట్ల వద్ద శమీ పూజలను చేపట్టారు. శమీ శ్లోకాన్ని కాగితాలపై రాసి జమ్మి చెట్ల వద్ద ఉంచి ప్రదక్షిణలు చేశారు. పసుపు, కుంకుమ, గంధం చల్లారు. ఆలయ అర్చకులు శమీ పూజ ప్రాధాన్యతను, ఆయుధ పూజా ప్రాముఖ్యతను తెలియజేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో శమీ పూజల్లో పాల్గొన్నారు. భగవంతుడు కృపకు పాత్రులయ్యారు. తీర్థ ప్రసాదాలు వినియోగంతో కార్యక్రమాలు ముగిసాయి.

# ఆరెగూడెంలో రూ. 2 లక్షల 32 వేలు పలికిన దుర్గామాత లడ్డూ

**చిట్యాల రూరల్, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా చిట్యాల మండలంలోని ఆరెగూడెం గ్రామంలో ప్రతిష్ఠించిన దుర్గామాత విగ్రహం తొమ్మిది రోజులుగా పూజలందుకొని ఆదివారం నిమజ్జనానికి తరలి వెళ్లింది ఈ సందర్భంగా దుర్గామాతా చేతిలోని లడ్డూ మహా ప్రసాదానికి నిర్వాహకులు వేలం పాట నిర్వహించగా ఆ గ్రామానికి చెందిన ఆరూరి గోపాల్ రూ. 2 లక్షల 32 వేలు పాట పాడి దక్కించుకున్నారు. నిర్వాహకులు ఆయనకు శాలువా కప్పి లడ్డూ మహాప్రసాదాన్ని అందజేశారు. అనంతరం అమ్మవారి శోభాయాత్ర నిర్వహించి నిమర్జన కార్యక్రమాన్ని నిర్వహించారు.



# వైభవంగా విజయదశమి వేడుకలు

**–శాస్త్రోక్తంగా శమీ పూజ.. పాలపిట్ట దర్శనాలు...**



**కోదాడ ప్రభాతవార్త:** పట్టణంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు శుక్రవారం ముగిసాయి. గత తొమ్మిది రోజులుగా వివిధ అవతారాలలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చి విశేష పూజలను అందుకుంది. ఈ సందర్భంగా కోదండ రామాలయం వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయం గుంటి రఘునాధ స్వామి దేవాలయం నయా నగర్ శ్రీమన్నారాయణ కాలనీ భవాని నగర్ తదితర ప్రాంతాలలో ఏర్పాటు చేసిన వేదికల వద్ద తొమ్మిది రోజులు పాటు పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. శనివారం విజయదశమి రోజున తెల్లవారుజామున నుండే భక్తులు అమ్మవారిని దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం జమ్మి చెట్టు వద్ద శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించుకున్నారు. అధిక సంఖ్యలో హాజరైన భక్తులు తమ మనోవాంఛలను కాగితాలపై వ్రాసి జమ్మి చెట్టుకు సమర్పించారు. అనంతరం భక్తులెల్లరు పాలపిట్ట దర్శనం చేసుకున్నారు. జమ్మి ఆకులను ఒకరికొకరు పంచుకుంటూ దసరా పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం అమ్మవారి చీర లడ్డు పాటలను ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. నయా నగర్ఓల ఏర్పాటు చేసిన అమ్మవారి వేదిక వద్ద పోటాపోటీగా జరిగిన లడ్డు పాటలో కుందూరు జయపాల్ రెడ్డి రూ.16వేలకు పాడి దక్కించుకున్నారు. అమ్మవారి చీర పాట పాశం మదన్మోహన్ రూ.20వేలకు దక్కించుకున్నారు. అనంతరం సద్దుల బతుకమ్మ సందర్భంగా నిర్వహించిన బతుకమ్మ పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు అన్నదాన దాతలు, విగ్రహ దాతలు అల్పాహార దాతలు భక్తులు పాల్గొన్నారు.

## సమాజానికి వ్యాపారానికి దార్శనికుడు రతన్ టాటా

**కోదాడ ప్రభాతవార్త:**



సమజానికి వ్యాపార రంగానికి రతన్ టాటా మంచి దార్శనికుడని పలువురు రాజకీయ నాయకులు, విద్యావేత్తలు, మేధావులు పేర్కొన్నారు.

రతన్ టాటా మృతికి నివాళులర్పిస్తూ ఆదివారం సాయంత్రం స్థానిక పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో సంతాప సభను నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. రతన్ టాటా ఆచరించిన, నడిచిన బాటలో నడవటానికి వ్యాపారులు ప్రయత్నించాలన్నారు. ముఖ్యంగా వ్యాపారంలో నియమబద్ధంగా, నిస్వార్ధంగా, నిజాయితీగా సంపాదించిన సొమ్ములో దేశం కోసం, పేద ప్రజల కోసం ఖర్చు చేసిన దయనీయుడు, ఆదాయంలో అరవై శాతం ప్రజల కోసం ఖర్చు చేసిన వ్యక్తి, మానవతా వాది మహానుభావుడు అని కొనియాడారు. భారత దేశ ఖ్యాతిని ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన వ్యాపార వేత్త అని, ప్రస్తుత సమాజంలోని వ్యాపారవేత్తలు కూడా దేశం కోసం ఆలోచించి బడుగు బలహీన వర్గాలకి, ఆర్థికంగా వెనుకబడిన వారి అభ్యున్నతికి పాటుపడుతూ ముందుకు పోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ కవచం వెంకటేశ్వర్లు, భరత్ రెడ్డి, పైడిమరి సత్యబాబు, మేకల వెంకట్రావు, బొల్లు రాంబాబు, సిహెచ్.లక్ష్మీనారాయణ రెడ్డి, వరప్రసాద్ రెడ్డి, పెదనాటి వెంకటేశ్వరరావు, రాయపూడి చిన్ని, కనగాల నాగేశ్వరరావు, జాస్తి సుబ్బారావు, నాగు బండి రంగా, పొదుగు హుస్సేన్; ఎస్.రాధాకృష్ణమూర్తి, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, పందిరి నాగిరెడ్డి, గట్ల కోటేశ్వరరావు, గంటా సత్యనారాయణ, డాక్టర్ రామారావు, అందె సత్యం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దుర్గామాతా శోభాయాత్ర

**చిలుకూరు, అక్టోబర్ 13 ప్రభాతవార్త :**



మండలకేంద్రంతో పాటు వివిద గ్రామాలలో కనకదుర్గమ్మ శోభాయాత్ర శనివారం నిర్వహకుల ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కనకదుర్గమ్మ రాజరాజేశ్వరిదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచిన దుర్గాదేవికి ప్రత్యేక పూజలు చేశారు. గ్రామాలలోని పురవీదులలో అమ్మ వారిని ఇంటింటికి తిప్పుతూ పసుపు కుంకుమలు స్వీకరించి భక్తులకు అమ్మ వారిదీవెనలు అందించారు. మంచి చెడుపై విజయం సాధించిన చిహ్నంగా విజయదశమి వేడుకలను వైభవంగా జరుపుకున్నారు. మహిళలు జమ్మి చెట్టును పూజించడం సంతోషంగా ఉదన్నారు.

## ముగిసిన దేవీనవరాత్రులు

**నడిగూడెం,అక్టోబర్13,ప్రభాతవార్త :**

మండలంలో దేవీ నవరాత్రుల వేడుకలు శనివారం ముగిసాయి. నడిగూడెం, రామాపురం, రత్నవరం, సిరిపురం, వల్లాపురం, ,శ్రీరంగా పురం, తదితర గ్రామాలలో దుర్గాదేవి విగ్రహాలను ఏర్పాటు చేసి నవరాత్రులు నిర్వహించారు. అమ్మవారు రోజుకో అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. పూజల సందర్భంగా ప్రతి రోజు పలువురు దంపతులు పీటలపై కూర్చున్నారు. ఆలయ అర్చకులు పూజారులు, ఎంతో నిష్టతో పూజా కార్యక్రమాలు చేపట్టారు. దుర్గామాత విగ్రహాలను ట్రాక్టర్లపై ఏర్పాటు చేసి గ్రామ వీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. అనంతరం చెరువుల్లో కాలువల్లో నిమజ్జనం చేశారు. తీర్థ ప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిసాయి.

## ఘనంగా విజయదశమి వేడుకలు

**మునగాల ప్రభాతవార్త:**

విజయ దశమి వేడుకలను పురస్కరించుకొని మునగాల మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో సందడి వాతావరణంలో కనకదుర్గా ఆలయంలో పూజలు నిర్వహించారు. పుట్టింటికి వచ్చిన ఆడపడుచులు బంధుమిత్రులతో కలకల్లాడిపోయాయి. విజయదశమి అనగానే శమీ పూజతో ప్రారంభమై పాలపిట్ట చూసే కార్యక్రమం గ్రామీణ బ్రాహ్మణుడు పూజ చేయబడడం జరిగింది. కోరిన కోరికలు తీరాలని షమీ పూజలో చిట్టీలు వేస్తూ తమ కోరికలను పూజల్లో వెలువరుచడం జరిగింది. మండల వ్యాప్తంగా అత్యధికంగా నూతన వాహనాలు కొనుగోలు పూజా కార్యక్రమం చేపట్టారు.

## తాళ్లూరి భద్రయ్య వర్ధంతిని విజయవంతం చేయాలి




**చిలుకూరు, అక్టోబర్ 13 ప్రభాతవార్త :** మండలంలో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇళ్ల వద్ద మౌళిక వసతులు కల్పించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని కోరారు. మండలంలోని బెతవోలు గ్రామంలోని సిపిఐ పార్టీ కార్యాలయం డిఎస్భవన్లో జరిగిన శాఖ సమావేశంలో మాట్లాడారు. డబుల్ బెడ్రూ ఇళ్లు పంపిణీ చేసి ఏళ్లు గడుస్తున్న నేటి వరకు ఎలాంటి సౌకర్యాలుకల్పించకపోవడంతో లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 14న జరుగు తాళ్లూరి భద్రయ్య వర్ధంతిని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరి మట్టయ్య, పోరండ్ల మట్టయ్య, జానయ్య, తాళ్కూలరిరామారావు, పెద్దమల్లయ్య తదితరులున్నారు.




## విజేతలకు బహుమతులు ప్రధానం

**నడిగూడెం,అక్టోబర్13,ప్రభాతవార్త :**



మండల కేంద్రమైన నడిగూడెంలో దసరా పర్వదినం సందర్భంగా ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు ఆదివారం ముగిసాయి. విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. నడిగూడెం జట్టు ప్రథమ బహుమతి రూ.15వేల నగదు గెలుచుకుంది. శ్రీరంగాపురం జట్టు ద్వితీయ బహుమతి రూ.10వేలను గెలుచుకుంది. తెల్లబెల్లి జట్టు తృతీయ బహు మతి రూ.8వేలు గెలుచుకుంది. ఛతుర్ద బహుమతి తెల్లబెల్లి రూ. 5వేలు, ఐదవ బహుమతి బృందావనపురం జట్టు రూ.3వేలు గెలుచుకుంది. 6వ బహుమతి రూ.2వేలు క్రేజీబాయ్స్ నడిగూడెం జట్టు నగదుతో పాటు షీల్డ్‌లను కూడా గెలుచుకున్నారు. దాతలు, నాయకులు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ, సీనియర్ నాయకులు వెంకట్‌రెడ్డి, నడిగూడెం సింగిల్‌విండో మాజీ చైర్మన్ పుట్ట రమేష్, కాంగ్రెస్ నాయకులు జిల్లా శ్రీనివాస్, సుధీర్, దాతలు పసుపులేటి శ్రీనివాస్, పల్లపు శ్రీనివాస్, దాసరి శ్రీకాంత్, దున్న శ్రీకాంత్, కిరణ్, నాయకులు, గుండు గోపి, నాగరాజు, విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయులు అభిబుద్దీన్, పీఈటీలు నాగేశ్వరరావు, సతీష్, ప్రమోద్, మిరాజుద్దీన్, నిర్వహకులు కరుణాకర్, సాయి, వీరేశం, మల్లి, సందీప్, శ్రీకాంత్, నర్సింహా, చారి, చింటు, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగం సాధించిన హరి ప్రసాద్‌కు ఘన సన్మానం

**మునగాల ప్రభాతవార్త:**



డీఎస్సీ ఫలితాలు ఓపెన్ క్యాటగిరి ఐదో ర్యాంక్ సాధించిన గంధం హరిప్రసాద్‌ను బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ఒకపక్క వ్యవసాయం చేస్తూ మరోపక్క కుటుంబ బాధ్యతలు మోస్తూ విద్యాభ్యాసంలో వెనుకంజ వేయకుండా ఖాళీ సమయంలో చదివేవాడని వారన్నారు. కష్టపడుతూ చదువు పట్ల ఇష్టాన్ని పెంచుకుంటూ ఉద్యోగమే ధ్యేయంగా పెట్టుకొని అహర్నిశలు కృషి చేసి జిల్లా ఐదో ర్యాంకు సాధించడం అభినందనీయం అన్నారు. స్కూల్ అసిస్టెంట్ బయోలాజికల్ సైన్స్ విభాగంలో ఉద్యోగం సంపాదించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం నాయకులు పచ్చిపాల రామకృష్ణ, గంధం నరేష్, రవి, హరి, లింగరాజు, వినోద్, పవన్, సాయి, వంశీ, వెంకటేష్ పాల్గొన్నారు.

## సాయిబాబా పాదుకల ప్రదర్శన

**నడిగూడెం,అక్టోబర్13,ప్రభాతవార్త :**

విజయదశమి సందర్భంగా నడిగూడెం శ్రీషిరిడి సాయిబాబా వారి మందిరంలో బాబా వారి సమాధి ఉత్సవం నిర్వహించారు. భక్తులు బాబా వారి పాదుకలను శిరస్సుపై పెట్టుకుని మందిరం చుట్టూ ప్రదక్షణలు చేశారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు రాజశేఖరశర్మ, పూజా కార్యక్రమాలను చేపట్టారు. సాయిబాబా జీవిత చరిత్రను తెలియజేశారు. తీర్థ ప్రసాదాల వినియోగంతో కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో శ్రీషిరిడి సాయి సేవా సమితి సభ్యులు రేపాల పురుషోత్తం, మహేష్, సూర్య ప్రకాష్‌రావు, దయాకర్, గణేష్‌రావు, వెంకటేశ్వర్లు, సైదులు, కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసోమేశ్వర ఆలయంలో పూర్ణాహుతి

### - శమీపూజతో ముగిసిన శరన్నవరాత్రి ఉత్సవాలు

పాలకుర్తి, అక్టోబరు 13 (ప్రభాతవార్త :



పాలకుర్తి మండలకేంద్రంలో శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 10వ రోజు శ్రీ రాజరాజేశ్వరి దేవి అలంకరణలో చండికా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి పంచామృత అభిషేకం, కుంకుమార్చన, చండీహోమం నిర్వహించారు. విజయదశమిని పురస్కరించుకుని జమ్మిచెట్టుకు శమీపూజ మహాపూర్ణాహుతితో ఉత్సవాలు ముగిసాయి. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సల్వాది మోహన్‌బాబు, ఆలయ అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## శ్రీవిల్లాస్ కాలనీలో ఘనంగా చండీ హోమం

జనగామ టౌన్, అక్టోబరు 13 (ప్రభాతవార్త :



జనగామ జిల్లాకేంద్రంలోని శ్రీవిల్లాస్ కాలనీలో చండీహోమం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని జనగామ శ్రీవిల్లాస్ కాలనీలో ప్రతిష్ఠించిన దుర్గామాత మండపం వద్ద చండీహోమం పూజను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అయ్యగార్ల నేతృత్వంలో జరిగిన హోమ పూజ కార్యక్రమంలో పలువురు కాలనీవాసులు హాజరై చండీహోమంలో దంపతులతోపాటు కూర్చొని నిర్వహించారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కాలనీవాసులతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## హ్యాండ్‌బాల్ పోటీల్లో బంగారు పథకం సాధించిన పృథ్వీరాజ్

రఘునాథపల్లి, అక్టోబరు 13 (ప్రభాతవార్త :



రఘునాథపల్లి మండలంలోని కోమల్ల గ్రామానికిచెందిన తాళ్లపల్లి పృథ్వీరాజ్ హ్యాండ్‌బాల్‌పోటీల్లో పాల్గొని బంగారు పథకం సాధించినట్లు పీఈటీ సత్రం హరి తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా తొర్రూరులో ఈనెల 9,10,11తేదీల్లో నిర్వహించిన 53వ పురుషుల సీనియర్స్ హ్యాండ్‌బాల్ అంతర్‌జిల్లా పోటీల్లో వరంగల్ టీంలో పృథ్వీరాజ్ పాల్గొని ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పథకం సాధించారని తెలిపారు. ప్రతిభ కనబరిచిన పృథ్వీని గ్రామస్తులు అభినందించారు.

## కొమ్మూరిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

బచ్చన్నపేట, అక్టోబరు 13 (ప్రభాతవార్త :

జనగామ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి, డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిని తన నివాసంలోని దసరా శుభాకాంక్షలు తెలిపి జమ్మి పెట్టారు. ఈకార్యక్రమంలో బచ్చన్నపేట సీనియర్ నాయకులు నల్లగోని బాలకిషనన గౌడ్, బచ్చన్నపేట టౌన్ అధ్యక్షుడు మహాత్మాచారి, చెరుకూరి శ్రీనివాస్, పెద్ద చిట్టి మోహన్‌రెడ్డి, యూత్‌కాంగ్రెస్ మండల నాయకులు కంటెం కరుణాకర్ పాల్గొన్నారు.



## పట్టుదల ఉంటే సాధించలేనిది ఏదీ ఉండదు

బచ్చన్నపేట, అక్టోబరు 13 (ప్రభాతవార్త :



జీవితంలో పట్టుదల ఉంటే సాధించలేనిది ఏదీ ఉండని రాక్‌స్టార్‌న యూత్ అధ్యక్షులు పొన్నశేఖర్ అన్నారు. శనివారం రాత్రి మండలంలోని ఆలింపూర్ గ్రామానికి చెందిన తేలుకంటి సౌజన్య ఎంతో పట్టుదలతో చదివి డీఎస్సీలోస్పెషల్ ఎడ్యుకేషన్‌లో జనగామ జిల్లాలనే నాలుగో ర్యాంకు సాధించి ప్రభుత్వ ఉపాధ్యాయురాలి జాబ్ సాధించి కన్న తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తెచ్చిందన్నారు. పేద కుటుంబంలో పుట్టినా చదువులో రాణించి తన ప్రతిభను కనబర్చి ఉపాధ్యాయురాలిగా జాబ్ సంపాదించడానికి గ్రామానికే వన్నె తెచ్చిందన్నారు. సౌజన్యను ప్రతీ ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో సభ్యులు గంగరబోయిన నర్సింహులు, మినలాపురం పరమేశ్, మురళి, చెంచుశ్రీకాంత్, ఎలికట్టె దినేష్‌గౌడ్, దాసారం కర్ణాకర్ పాల్గొన్నారు.

## నూతనంగా నియమితులైన ఉపాధ్యాయులకు ఘనసన్మానం

పాలకుర్తి, అక్టోబరు 13 (ప్రభాతవార్త :



పాలకుర్తి మండలకేంద్రం ముత్తారంలో గ్రామ అధ్యక్షులు బొమ్మగాని భాస్కర్‌గౌడ్ అధ్యక్షతన నూతనంగా నియమితులైన ఇటికాల పరుశరాం, అల్లంశెట్టి నరేష్, గ్యార సతీష్ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా బొమ్మగాని భాస్కర్ మాట్లాడుతూ గత పదిసంవత్సరాలుగా ఇలాంటి నియామకాలు టీఆర్ఎస్ ప్రభుత్వం చేయలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఉద్యోగాలు వచ్చాయని తెలిపారు. ముందుముందు యువత కూడా వీరిని ఆదర్శంగా తీసుకొని ఉద్యోగాలు సంపాదించాలని కోరారు. ఈ కార్యక్రమానికి పాలకుర్తి ఎస్ఐ ప్రసన్నకుమార్ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రంగయ్య, వీరన్న, బండి అయోధ్య, కె.కృష్ణమూర్తి, ఇటికాల నాగరాజు, గ్యార రాములు, బోయినికుమార్, పులి అనిల్, సోమ కూనూరు, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ప్రొ.సాయిబాబా మరణం భారత విప్లవోద్యమాలకు తీరని లోటు

పాలకుర్తి, అక్టోబరు 13 (ప్రభాతవార్త :



పాలకుర్తి మండలకేంద్రంలో ఢిల్లీ యూనివర్శిటీ ప్రొ.జీఎన్.సాయిబాబా మరణం భారత విప్లవోద్యమాలకు ముఖ్యంగా అణగారిన ప్రజానీకానికి అత్యంత తీరనిలోటు అని సీపీఐ ఎంఎల్ లిబరేషన్ జనగామ జిల్లా కార్యదర్శి గుమ్మడిరాజుల సాంబయ్య అన్నారు. సర్దార్‌సర్వాయి పాపన్న చౌరస్తాలో ప్రొ.సాయిబాబా చిత్రపటానికి ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సాయిబాబా జీవితకాలం అణగారిన ప్రజల హక్కుల గొంతుకగా పోరహక్కుల నాయకుడిగా ప్రజాసమస్యలను తనకలం ద్వారా నవతరం విద్యార్థి లోకానికి ఎన్నో జీవిత పాఠాలు నేర్పిన గొప్ప మహోన్నత మానత్వం కలిగిన వ్యక్తి అని కొనియాడారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు తాళ్లపల్లి మల్లయ్య, జీడి సోమయ్య, కొనకటి కళింగరాజు, మోత్కుపల్లి విజయ్, తూర్పాటి సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## కారుబోల్తా ఒకరు మృతి

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



ఆదివారం తెల్లవారుజామున కారు అదుపుతప్పిన ప్రమాదంలో ఒకరు మృతిచెందిన సంఘటన జనగామ జిల్లా లింగాలఘణపురం మండలం వడిచర్ల వద్ద నెలకొంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..టీఎస్ 05 ఎఫ్‌బి 1427నంబరుగల కారు లింగాలఘణపురం మండలం వడిచర్లవద్ద అదుపుతప్పి బోల్తాపడిన సంఘటనలో కరీంనగర్‌జిల్లా సుల్తానా బాద్‌కు చెందిన నోముల రవీందర్‌రెడ్డి తీవ్రంగా గాయపడ్డాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని క్షతగాత్రుడిని స్థానికుల సాయంతో చెట్లపొదల్లోనుంచి బయటకు తీసి 108ద్వారా ఆస్పత్రికి తరలిస్తుండగా మృతిచెందాడు. కాగా, సంఘటన స్థలం వద్దనుంచి రూ.57వేల 120నగదుతోపాటు సెల్‌ఫోన్ లభ్యం కాగా స్థానికుల సమక్షంలో వాటిని స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలియచేశారు. ఈసందర్భంగా కేసునమోదచేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## వాటర్‌మెన్ ఆకస్మిక మృతి

రఘునాథపల్లి, అక్టోబరు 13 (ప్రభాతవార్త :



వాటర్మెన్ ఆకస్మికంగా మృతిచెందిన సంఘటన రఘునాథపల్లి మండలం కోమల్లలో ఆదివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికిచెందిన కొత్తపల్లి కృష్ణమూర్తి గత కొన్ని సంవత్సరాలుగా వాటర్మెన్‌గా విధులు నిర్వర్తిస్తుండేవాడని, ఇదే క్రమంలో రాత్రి ప్రాంతంలో ఛాతిలో నొప్పివస్తుందని కుటుంబ సభ్యులకు తెలుపగా జనగామ ఆస్పత్రికి తరలించే క్రమంలో మృతిచెందినట్లు తెలిపారు. మృతుడు కృష్ణమూర్తి అందరితో కలవిడిగాఉండేవాడని, ఆయన కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

## పోస్టర్ ఆవిష్కరణ

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 13 :



ఈనెల 20న హైదరాబాద్‌లో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరగనున్న టీయూసీఐలో ఐఎఫ్‌టీయూ విలీన సభ ప్రచార పోస్టర్‌ను ఆదివారం స్థానిక ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో ఆ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆర్. మధుసుదన్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏరియా కార్యదర్శి మల్సూర్, బి. వెంకటేశ్వర్లు, యాకయ్య, జానయ్య, రాజేందర్, బిక్షం, ఆర్. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 13 :



మణుగూరు మండల కేంద్రంలోని రామానుజవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2014–15 విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయసమ్మేళనం కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. భాగంగా తమకు చదువునేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. పూర్వ విద్యార్థులు సాంబశివరావు, పవన్‌కళ్యాణ్, ప్రియాంక, బింధు, రేణుశ్రీ, బాబా తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దసరా, జాతీయజెండావిష్కరణ సంబురాలు

## - దేశంలో ఎక్కడ లేని విధంగా దసరానాడు జాతీయజెండా ఆవిష్కరణ ఓప్రత్యేకత

## -మేజర్ గ్రామపంచాయితీ ప్రత్యేకఅధికారి ఎంపిడిఓ మంగమ్మ చేతులమీదుగా

*గార్ల, అక్టోబర్12 ప్రభాతవార్త:*

జాతీయభావాన్ని, జాతి మత సమైక్యాన్ని, దేశభక్తిని మననం చేసుకుంటు అందుకు చిహ్నానంగా ప్రతియేటా విజయ దశమినాడు ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు, ప్రముఖులు, అన్నిపార్టీల నాయకుల సమక్షంలో ఆనవాయితీగా వస్తున్న జాతీయ పతాక ఆవిష్కరణ, దసరా వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. విజయ దశమినాడు దేశంలో ఎక్కడా జాతీయ జెండాను ఎగురవేసే ఆనవాయితీ లేని సాంప్రదాయం గార్లలో నవాబుల కాలంనుండి ఆనవాయితీగా వస్తున్న జెండావిష్కరణ నేటికి అమలుచేస్తు నాడు నవాబుల కాలంలో నవాబు ఏవిధంగా జెండా ఆవిష్కరణ నిర్వహించాడో అదే రీతిలో నిర్వహించడం జరుగుతుంది. సర్పంచుల కాలం ముగియడంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామపంచాయితీల పాలన ప్రత్యేక అధికారులు నిర్వహించడం జరుగుతున్నందున శనివారం మండల అభివృద్ధి అధికారి ఎం.మంగమ్మ పంచాయితీ కార్యదర్శి కిషన్‌నాయక్, సిబ్బందితో కలిసి కలిసి జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని నిర్వహణ చేపట్టారు. తొలుత ఎంపిడిఓ మంగమ్మ గ్రామపంచాయితీ కార్యాలయం నుండి మాజీ సర్పంచులు అజ్మీర బన్సిలాల్, గంగావత్ లక్ష్మణ్‌నాయక్, ప్రముఖులు, సిబ్బంది, వివిధపార్టీల నాయకులతో కలిసి జాతీయజెండాను చేతభూని పురవీధుల గుండా మేళాతాళాలు, టాపాసుల మోతల నడుమ ప్రధాన పురవీధులలో ప్రదర్శనగా గాంధిపార్కు చేరుకొని గాంధి కస్తూరిబాగాంధి,లకు పూలమాలు వేసి, అచట నుండి బొడ్రాయి వద్ద కొబ్బరి కాయలు కొట్టి, అచ్చటి నుండి జెండా బజారులోని మసీదుసెంటర్‌కు చేరుకొని మసీదుకు ఎదురుగా పూలతో అలంకరించిన జెండా గద్దెవద్ద ఆమే ప్రత్యేక పూజలు నిర్వహించి ఆనవాయితీ ప్రకారం 5కొబ్బరికాయలు కొట్టి అనంతరం జాతీయజెండాను ఎగురవేసి వందనం సమర్పించారు. ఈసందర్భంగా ఎంపిడిఓ, మాజీసర్పంచులు, ప్రముఖులు వజ్రం నాగేశ్వరావు,లు మాట్లాడుతు జెండా ఆవిష్కరణానికి సంబందిత కారణాలు, బిన్నత్వంలో ఏకత్వంలాగ హిందు, ముస్లీంలు సహోదరులుగా కలిసి జీవిస్తు జాతి, మతసమైక్యాన్ని చాటుతున్నారని వివరించారు. అచటి నుండి శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు, తదుపరి తూర్పు ఆంజనేయస్వామి ఆలయంలో వేదపండితుల వేదమంత్రాలతో ఘనంగా జమ్మిచెట్టువద్ద శమీపూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించి అచటి నుండి ఊరుచివరన తెలంగాణ రాష్ట్ర పక్షి పాలపిట్టను ప్రజలతో పాటు దర్శించుకున్నారు. ఇదంతా యేండ్ల తరబడి ఆనవాయితీగా వస్తున్న సాంప్రదాయం. ఈకార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి కిషన్‌నాయక్, వివిధ పార్టిల నాయకులు కందునూరి శ్రీనివాస్, హతిరాంనాయక్, కందునూరి ఈశ్వరలింగం, పానుగంటి రాధాకృష్ణ, జంపాల వెంకన్న, తాళ్ళపల్లి కృష్ణగౌడ్, వజ్రం నాగేశ్వరావు, జంపాల విశ్వ, గిన్నారపు మురళి తారక రామారావు, నాగరాజు, అజ్మీర వెంకన్న, తోడేటి శ్రీనివాస్, బిల్‌కలెక్టర్, సిబ్బంది దాసు, కిషోర్, కలీం, రమేష్, సుధాకర్, ఆకారపుశ్రీను, కిషోర్, రాజు, షైజాద్, పోలీస్ సిబ్బంది, ప్రముఖులు, కందునూరి ఉపేందర్, టిటిడి దేవస్థాన ప్రచారమండలి కమిటి సభ్యులు మాళోత్ రాములునాయక్, చిలకనర్సయ్య, వేషమల్ల రాజశేఖర్, అర్చకులు కాండూరి లక్ష్మీనారాయణ చారీలు, లక్ష్మీ, గ్రామ ప్రజలు, ప్రముఖులు, యువత, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



# లక్ష్మీదేవిపేటలో ఘనంగా దసరా వేడుకలు

*వెంకటాపూర్, అక్టోబర్ 13, ప్రభాతవార్త :*

మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామంలో దసరా పండుగ వేడుకలు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గట్టు కుమార స్వామి, ప్రముఖ వ్యాపారి రేపాల సత్యనారాయణ ల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా జరుపుకున్నారు. మధ్యాహ్నం నుండే గ్రామానికి చెందిన బొడ్రాయి వద్ద మాజీ సర్పంచ్ స్వయంగా తానే పారతో బొడ్రాయి చుట్టూ గడ్డి చెక్కి శుభ్రం చేశారు. గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారి రేపాల సత్యనారాయణ బొడ్రాయి వద్ద దసరా వేడుకలకు కావాల్సిన అమ్మవారి అలంకణకు చీరెలు సమర్పించి, దానికి కావాల్సిన పూజా సామాగ్రిని అందజేశారు. ముదిరాజ్ కుల పెద్ద మనిషి, సింగిల్ విండో డైరెక్టర్ ఎంబటి సదయ్య ఇంటి వద్ద నుండి సోరకాయి, జొన్న కర్రలను డప్పు చప్పుళ్ల మధ్య బొడ్రాయి వద్దకు తీసుకు వచ్చి దసరా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క పీఆర్వో బొమ్మ కంటి రమేష్, నాయకులు బండ్ల రాజయ్య, గట్టు శంకర్, బీరెల్లి మనోజ్, కొత్తపల్లి ఆనందం, వడ్ల తిరుపతి, చిలుక కొమురయ్య, తండ రమేష్, పత్రి దశరథం, గొర్రె గట్టయ్య, మెడికల్ షాపు రమేష్, చిర్ర వీరస్వామి, కొమురవెల్లి కోటి, బైరి సంతోష్, చంద్రగిరి రాజయ్య, కలాం పౌండేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎండీ. సర్వర్ అహ్మద్, పెండ్యాల సలేంద్రం, గ్రామానికి చెందిన యువకులు, మహిళలు, గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా వెంకటాపూర్ ఎస్ఐ జక్కుల సతీష్, పీఎస్సై మహేశ్, హెడ్ కానిస్టేబుల్ బాలయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**లక్ష్మీదేవిపేటలో కొద్దిసేపు ఉద్రిక్తత...**
**అర్ధగంట పాటు ఆలస్యంగా దసరా పూజా...**

లక్ష్మీదేవిపేట గ్రామంలో దసరా వేడుకలు సుమారు అరగంట ఆలస్యంగా జరిగాయి. వేడుకల్లో డప్పు చప్పుళ్ల లేకుండా ఎలా వేడుకలు నిర్వహిస్తారని గ్రామానికి చెందిన కొంత మంది దళిత యువకులు మాజీ సర్పంచ్ గట్టు కుమారస్వామిని ప్రశ్నించడంతో వారి మధ్య కొద్దిసేపు వాగ్వివాదం జరిగింది. దీనితో పోలీసులు వచ్చారు. సుమారు అరగంట పాటు దసరా పూజా కార్యక్రమాలు ఆలస్యంగా జరిగాయి. గ్రామానికి చెందిన మంత్రి సీతక్క పీఆర్వో బొమ్మకంటి రమేష్, ఉపాధ్యాయులు పసుల సారయ్య, హెడ్ కానిస్టేబుల్ బాలయ్యలు చొరవ తీసుకొని డప్పు వాయిద్య కారులతో మాట్లాడి వారు వచ్చి పాల్గొనేలా చర్యలు తీసుకున్నారు. అనంతరం అందరు కలిసి ముదిరాజ్ పెద్దమనిషి ఎంబటి సదయ్య ఇంటికి వెళ్లి పూజలు నిర్వహించి డప్పు చప్పుళ్ల మధ్యవారిని తీసుకువచ్చి దసరా కార్యక్రమాలు జరుపుకున్నారు.



## జనగామ పోలీస్‌స్టేషన్‌లో ఘనంగా ఆయుధ పూజ

*జనగామ టౌన్, అక్టోబరు 13 ప్రభాతవార్త :*

దసరా పండుగను పురస్కరించుకుని జనగామ పోలీస్‌స్టేషన్‌లో శనివారం ఘనంగా ఆయుధ పూజను నిర్వహించారు. జనగామ సీఐ దామోదర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆయుధపూజకు ముఖ్య అతిథిగా డీసీపీ రాజమహేంద్రనాయక్, ఏసీపీ పార్థసారథి హాజరై ఆయుధాలకు ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం శమీ వృక్షం పోలీస్ అధికారులు, సిబ్బందికి శమీవృక్షపత్రాలు, మిఠాయిలను అందచేసి దసర పండుగ శుభాకాంక్షలు తెలియచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ చెడుపై మంచి విజయం సాధించిన విజయానికి గుర్తుగా విజయదశమి పండుగను నిర్వహించుకుంటున్నామని, సమాజంలో చెడు పారద్రోలేందుకు పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారని, ప్రతీ ఒక్కరూ తాము తలపెట్టిన పనులను విజయవంతంగా పూర్తిచేయాలని ప్రజలందరికి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు రాజేష్‌కుమార్, చెన్నకేశవులు, శ్వేత, స్టేషన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# అరుణోదయ సాంస్కృతిక సమైక్య రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

*నర్సంపేట, అక్టోబర్ 13, ప్రభాతవార్త*

అక్టోబర్ 20న నర్సంపేటలో జరిగే అరుణోదయ సాంస్కృతిక సమైక్య రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆహ్వాన సంఘ అధ్యక్షులు డాక్టర్ జగదీశ్వర్ పిలుపునిచ్చారు. కళ కళ కోసం కాదని అది ముమ్మాటికి ప్రజల హక్కుల కోసం గొంతెత్తి ప్రజలను చైతన్యవంతం చేసిన పాటది ఆటది అని ప్రజాకళలు ప్రజా సంస్కృతి నశించిపోతుందని వీటి స్థానంలో పెట్టుబడుదారులు సామ్రాజ్యవాదులు ప్రేరేపిస్తున్నటువంటి సామ్రాజ్యవాద విష సంస్కృతి ప్రజల యెదలలో నాట్యం చేస్తుందని ఆహ్వాన సంఘ



అధ్యక్షులు తెలంగాణ విద్యావంతుల వేధిక రాష్ట్ర ఉపాధ్యక్షులు డా.జగదీశ్వర్ ఆవేదన వ్యక్తం చేశారు. నర్సంపేట పట్టణంలోని పాకాల రోడ్డు సర్కిల్లో యుద్ధ వీరుడు సర్వాయి పాపన్న విగ్రహం ముందు అరుణోదయ సాంస్కృతిక సమైక్య రాష్ట్ర జనరల్ కౌన్సిల్ పోస్టర్ను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ ఆహ్వాన సంఘ అధ్యక్షుడు డా.జగదీశ్వర్ మాట్లాడుతూ పాలకులు ప్రజల సంస్కృతిని ప్రజా సాహిత్యాన్ని అభివృద్ధి చేయకుండా సామ్రాజ్యవాద సంస్కృతిని సాహిత్యాన్ని దేశంలో ఉన్న యువతి యువకుల యెదలపై బలవంతంగా రుద్దుతున్నారని అనేక మంది విద్యార్థులు యువకులు ఈ విష సంస్కృతి లోనై అనేక మంది ప్రాణాలు పోగొట్టుకుంటున్నటువంటి చరిత్ర నేడు ఉనననదని పాలకులకు కావాల్సింది కూడా అదే అని వారు చేస్తున్న దోపిడి విధానాలను ప్రశ్నించకుండా ఉండడం కోసం వారు దేనికైనా సిద్ధపడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా ఉపాధ్యక్షులు సాంబరాతి మల్లేశం, బీసీ సంక్షేమ సంఘం నర్సంపేట డివిజన్ అధ్యక్షులు సొల్తి సారయ్య, తెలంగాణ జనసమితి నాయకులు సాయికుమార్, సిపిఎం న్యూడెమాక్రసీ డివిజన్ కార్యదర్శి రాజేందర్, అరుణోదయ సాంస్కృతిక సమైక్య జిల్లా కన్వీనర్ ఇట్టబోయిన రవి, అఖిల భారత రైతు కూలీ సంఘం డివిజన్ అధ్యక్షులు గట్టి కృష్ణ, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు భోగి సారంగపాణి, పివోడబ్ల్యూ జిల్లా ప్రధాన కారనయదర్శి పూలక్క, సాంబన్న, ఆకుతోట రాజు, రవి, రమేష్, పాల్గొన్నారు.

## జిల్లాలో ఘనంగా దసరా పర్వదిన వేడుకలు

## -కన్నులవిందుగా తారాజువ్వలు

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేకమైన దసరా పర్వదిన వేడుకలను శనివారం జనగామ జిల్లాప్రజలు ఉత్సాహ పూరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈసందర్భంగా ప్రీ ఇంటి గుమ్మాలు బంతాపూలు, మామిడాకు తోరణాలు కట్టి అలంకరించగా, ఆలయాలలో వాహనాలకు ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. వాడ వాడన పెద్దలు పురోహితుల సమక్షంలో జమ్మిచెట్టుకు పూజలు నిర్వహించి ఒకరినొకరు జమ్మి పంచకుని అలైబలై తీసుకుంటు దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. అదేవిధంగా జనగామ జిల్లా పోలీస్‌స్టేషన్‌లో దసరా పండుగ సందర్భంగా ఆయుధ పూజ నిర్వహించారు. సీఐ దామోదర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆయుధ పూజకు జనగామ డీసీపీ రాజమహేంద్రనాయక్, ఏసీపీ పార్థసారథి, ఎస్ఐలు రాజేష్‌కుమార్, చెన్నకేశవులు, శ్వేత పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. అదేవిధంగా బతుకమ్మ కుంటలో నిర్వహించిన దసరా పర్వదినం వేడుకలు హుషారుగా సాగాయి. ఈ సందర్భంగా రావణసుర దహనం కార్యక్రమంలో తారాజువ్వల వెలుతురులో మైదానాలన్నీ మిరుమిట్లు గొలిపాయి. లక్షలమది ప్రజలు పాల్గొని వేడుకలు తిలకించారు. ఈకార్యక్రమానికి బీఆర్ఎస్‌పార్టీ ఎమ్మెల్యే పల్లారాజేశ్వర్‌రెడ్డి పాల్గొని రావణవధను ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్‌చైర్‌పర్సన్ పోకల జమున లింగయ్య, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు, ఇతర ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.



# భక్తిశ్రద్ధలతో విజయదశమి వేడుకలు

### ఆలయాల్లో ప్రత్యేక పూజలు
### శమీ దర్శనానికి తరలివచ్చిన జనం
### అన్ని గ్రామాల్లో పండుగ సందడి

**చిట్యాల రూరల్, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయదశమి (దసరా) వేడుకలను శనివారం చిట్యాల మండల వ్యాప్తంగా అన్నీ గ్రామాల ప్రజలు భక్తి శ్రద్ధలతో అత్యంత వైభవంగా జరుపుకున్నారు. హిందువులు అత్యంత పెద్ద పండుగగా భావించే దసరాకు తమ ఆడపడుచులను ఇళ్లకు పిలిపించుకొని కుటుంబ సభ్యులంతా ఆనందంగా గడిపారు. భక్తులు తెల్లవారుజాము నుంచే ఆలయాలకు వెళ్లి స్వామి, అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి, గోత్రనామార్చనలు చేయించుకున్నారు. అలాగే వాహనాలు, ఆయుధాలకు పూజలు చేశారు. దీంతో ఆలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. సాయంత్రం వేళ నూతన వస్త్రాలు ధరించి, ఆయా గ్రామాల్లోని ప్రజలు శోభాయాత్రగా వెళ్లి పాలపిట్టను దర్శించుకొని, శమీ వృక్షాల వద్ద శమీ శ్లోకంతో పాటు తమ గోత్రనామాలతో కుటుంబ సభ్యుల పేర్లతో, తమ మనసులోని కోరికలను కాగితాలపై రాసి శమీ వృక్షానికి వేలాడదీసారు.



అనంతరం పది తలల రావణసురుడి ప్రతిమను దహనం చేసి చెడుపై మంచి సాధించిన విజయాన్ని చాటారు. ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చారు. అనంతరం ఒకరికొకరు జమ్మి (బంగారం) పత్రాలను పంచుకొని అలాయ్, బలాయ్ ఇచ్చుకుంటూ దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా పలు గ్రామాలలో ఏర్పాటు చేసిన డీజేల వద్ద మహిళలు, యువతలు, చిన్నారులు బతుకమ్మ కోలాటం ఆటలు ఆడి సందడి చేశారు. పలువురు పెద్దఎత్తున బాణాసంచా కాల్చారు. ఈ వేడుకల్లో ఆయా గ్రామాల ప్రజలు, మహిళలు, నాయకులు, యువకులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో దుర్గామాతకు ప్రత్యేక పూజలు.. నిమజ్జనం

### నిమజ్జనానికి తరలివెళ్లిన దుర్గామాత



**చిట్యాల రూరల్, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** చిట్యాల మండల వ్యాప్తంగా దేవి నవరాత్రోత్సవాలు ముగిసాయి. అమ్మవారి నవరాత్రి పూజలు ఘనంగా నిర్వహించారు. విశేష పూజలు, నైవేద్యాలు, అన్నదానాలు చేశారు. ఉత్సవ మండపాలతో పాటు వివిధ ఆలయాల్లో అమ్మవారు నిత్యం విభిన్న అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. శనివారం దసరా రోజున మండపాల్లో ఆలయాల్లో శమీ పూజలు అత్యంత వైభవంగా నిర్వహించారు.

**పారిజాత నర్సింహాగౌడ్‌ను సన్మానించిన కమిటీ సభ్యులు :**

దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో ప్రతిష్ఠించిన దుర్గామాత విగ్రహం గత తొమ్మిది రోజులుగా భక్తుల నిత్యపూజలందుకొని ఆదివారం నిమజ్జనానికి తరలివెళ్లారు. ఈ సందర్భంగా విగ్రహదాత, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, అంతటి పారిజాత నర్సింహగౌడ్ అమ్మవారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు విగ్రహదాత పారిజాత నర్సింహగౌడ్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీసభ్యులు,గ్రామస్తులు,భక్తులు పాల్గొన్నారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మతల్లికి వెండి మకరతోరణం బహుకరణ

**చిట్యాల రూరల్, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలోని శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి ఆలయంలో దేవీ శరన్నవరాత్రి ఉత్స వాలు శనివారంతో ముగిసాయి. చివరి రోజు అమ్మవారి శ్రీ రాజరాజేశ్వరి దేవీ అలంకరణలో భక్తులకు దర్శనిమిచ్చారు. అర్చక గురుస్వామి భీష్మాచార్యులు ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలోని శ్రీరేణుకా ఎల్లమ్మతల్లి దేవాలయంలో కొలువైన ఎల్లమ్మతల్లికి అదే గ్రామానికి చెందిన దాసోజు వెంకటచారి దంపతులు "వెండి మఖర తోరణం" సమర్పించారు. దాతలు మకర తోరణాన్ని శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానం ఛైర్మన్ నర్రా మోహన్‌రెడ్డితో కలిసి



ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఎల్లమ్మతల్లికి అమర్చారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఆలయం లోని గర్భగుడిలో మూల విరాట్ శిలా విగ్రహాన్ని గ్రామానికి చెందిన చింతపల్లి కృష్ణయ్య ఏర్పాటు చేయగా, గ్రామ మాజీ సర్పంచ్ బుర్రి రవీందర్‌రెడ్డి, లెంకల శ్రీనుల సహకారంతో ఉత్సవ కార్యక్రమాలు నిర్వ హించినట్లు ఆయన పేర్కొన్నారు. ఉత్సవాలు విజయవంతం అయ్యేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## అర్చకులకు ఘనసన్మానం

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 13 ప్రభాతవార్త*



నవరాత్రులు అమ్మవారి పూజలను శస్త్రోక్తంగా నిర్వహించిన పూజలను సఫలం చేసిన అర్చకులు ఉత్తరపల్లి నరసింహాచార్యులకు దేవి నవరాత్రి ఉత్సవ కమిటి సభ్యులు ఉత్సవాల ముగింపు సందర్భంగా ఆదివారం శాలువాలతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో బైర బోయిన గోపాలకృష్ణ, జెట్టి రాఘవేంద్ర, మెరుగు మహేష్, జెట్టి శ్రీశైలం, బైరబోయిన బాలరాజు, మత్స్యగిరి, ప్రవీణ్ , వాసు, వీరనేని శ్రీకాంత్, మల్లి కార్జున, ఉయ్యాల రమేష్, అశోక్, శ్రీశైల ం, నరేందర్, విజయ్, అజయ్,లింగస్వామి,విఘ్నేష్మరియుమహిళా భక్తులు, భక్తులు పాల్గొన్నారు.

## వేలంపాటలో లడ్డూ కైవసం చేసుకున్న భక్తులు

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 13 ప్రభాతవార్త*

స్థానిక వాసవి భవన్‌లో నిర్వహించిన దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగవైభవంగా నిర్వహించబడినవి.శనివారం శమీ పూజ, దసరా సంబరాల అనంతరం అమ్మవారి పూజా కార్యక్రమాలకు ఉద్వాసన పూజలు నిర్వహించారు.కనకదుర్గ , వాసవీ మాతలకు ధరింపజేసిన చీరలు మరియు లడ్డూలకు ఆదివారం వేలంపాట నిర్వహించారు.వేలంపాటలో గ్రామానికి చెందిన వ్యాపారస్తులు పల్లెర్ల నాగరాజు నీలిమలు లడ్డూను కైవసం చేసుకుని అమ్మవారి ఆశీస్సులు పొందారు.కార్యక్రమంలో ఉత్సవ నిర్వహణ కమిటి సభ్యులు , స్థానిక ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.






## సాయిబాబా మృతి పట్ల సంతాపం

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 13 ప్రభాతవార్త*

మానవహక్కుల కార్యకర్త, ఢిల్లీ యునివర్సిటీ మాజి ప్రొఫెసర్ సాయి బాబాను పదేళ్ళ పాటు తప్పుడు అభియోగాలపై జైల్లో నిర్బంధించిన నిరంకుశ మతోన్మాద బిజెపి పాలన వల్లే సంపూర్న వికలాంగుడైన ప్రొ.సాయి బాబా అకాల మరణం చెందారని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) మండల కమిటి కార్యదర్శి దండు రవి అన్నారు.ప్రొ.సాయిబాబా అకాల మరణం పట్ల కమిటి సభ్యులు సంతాపం వ్యక్తం చేస్తూ మాట్లాడారు.అక్టోబర్ 12న నిమ్స్‌లో తుది శ్వాస విడిచిన ఆయన మరణం పట్ల ప్రగాఢ సాతాపాన్ని ప్రకటిస్తూ ఆయన మరణం దేశానికే తీరని లోటని అన్నారు.ఆరోగ్యం పూర్తిగా క్షీణించినప్పటికీ కొంచెం కూడా కనికరం లేని మోడీ ప్రభుత్వం తరువాత నిర్ధోషి అని తీర్పు నివ్వడం వల్ల చెడిన ఆయన ఆరోగ్యం మెరుగుపడకపోగా ప్రాణాలే కోల్పవాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు.సమత సమాజం కోసం ఆయన కన్న కలలను సాకారం చేయడానికి నేటి తరం కృషిచేయడం ద్వారా ఆయన ఆశయాలు నెరవేర్చాలని కమిటి పేర్కొన్నది.ఈ సందర్భంఆ వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.

## వేదపండితులకు ఘన సన్మానం


*నార్కట్‌పల్లి, అక్టోబర్ 13 ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని స్థానిక వాసవీ భవన్‌లో గత పది రోజులుగా కనదుర్గ, వాసవీ మాత అమ్మవార్ల నవరాత్రి ఉత్సవాలను శాస్త్రోక్తంగా వేదమంత్రోఛ్చరణలతో నియమ నిష్ఠలతో అమ్మవార్ల పూజాది కార్యక్రమాలను నిర్వహించిన అర్చకులకు మండల కేంద్రానికి చెందిన సంతోష్ లికితలు శాలువాలతు మరియు పట్టు వస్త్రాలతో ఘనంగా సన్మానించి ఆశీస్సులు పొందారు.ఎంతో నియమ నిష్ఠలతో భవానీ మాలాధరులకు దీక్షా సమయంలో పాటించవలసిన నియమాలను ఆచరించేలా చేస్తూ ఇద్దరు అమ్మవార్లకు పూజలు నిర వ్హించినందుకు గాను కృతజ్ఞతలు తెలిపారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 13 ప్రభాతవార్త*



మండలంలోని ఔరవాణి గ్రామానికి చెందిన కొడిదల నరసింహ భార్య సక్కుబాయమ్మ ఇటీవలి అనారోగ్యంతో మృతి చెందారు.విషయం తెలుసుకున్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదేశాల మేరకు జిల్లా నాయకులు నీరుడు అశోక్ రెడ్డి ద్వారా ఆరువేల రైపాయల ఆర్థిక సహాయం అందజేశారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు నడిగోటి శేఖర్, ముక్కాముల నాగరాజు, సింగం నరసింహ, శివరాత్రి మైపాల్,రూపాణి రాములు, ముప్పిడి శంకర్, దాసోజు నరసింహ చారి, ముక్కాముల సైదులు, జక్కలి రవి, మదరబోయిన సాయి, సింగం లక్ష్మయ్య, మాదగోని శ్రీను, నరేష్, జక్కలి గణేష్, జక్కలి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దుర్గాదేవి శరన్నరాత్రి ఉత్సవాలు ముగింపు..అమ్మవారికి శోభయాత్రలు

### -ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బిఎల్ఆర్

*మిర్యాలగూడ, అక్టోబర్ 13 ప్రభాతవార్త*



ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు.ఆదివారం పట్టణంలోని అశోక్‌నగర్‌లో దుర్గాదేవి శరన్నరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ సతీమణి మాధవిలు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం అమ్మవారి వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మిర్యాలగూడ నియోజకవర్గ వార్యప్తంగా పలు చోట్ల అమ్మవారినిదర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. దుర్గాదేవి శర్నవరాత్రి ఉత్సవాలు ముగింపు వేడుకలలో భాగంగా ఆదివారం కోలాటాలు, డప్పువాయిద్యాలు,నృత్యాల మధ్య శోభాయాత్రలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గాయం ఉపేందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, తమ్మడబోయిన అర్జున్, నాయకులు అమృతారెడ్డి, గుడిపాటి సైదులుబాబు, మాజీ కౌన్సిలర్లు దండ భారతమ్మ, నిరంజన్‌రెడ్డి, 25వ వార్డు ఇంచార్జి గోదాల జానకీరామ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా దుర్గాదేవి శరనరాత్రి ఉత్సవాలు ముగింపు వేడుకల్లో భాగంగా శోభాయాత్రలో రాజస్థాన్ వాసులు పాల్గొన్నారు. అదే విధంగా మిర్యాలగూడ మండలం గోగువారిగూడెంలో దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల ముగింపు వేడుకల్లో భాగంగా ఆదివారంగ్రామంలో మాలధరించిన భక్తులతో పాటు మహిళలు కోలాటాలు, చిన్నారులు నృత్యాలు చేసిన తీరు పలువురిని అకట్టుకున్నాయి. అనంతరం గ్రామంలోఅమ్మవారికి శోభయాత్ర ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి మహిళలు బోనాలు సమర్పించారు. మిర్యాలగూడ మండలం యాద్గార్‌పల్లి గ్రామంలో శ్రీకనకదుర్గ అమ్మవారి శరన్నవరాత్రుల మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరుపుకొనిఆదివారం అమ్మవారికి ఘనంగా శోభయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా అలయ నిర్మాణ కమిటి బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలందరూ భక్తిశ్రద్దలతో అమ్మవారు తొమ్మిది రోజులపటు శరననవరాత్రులు జరుపుకున్నట్లు తెలిపారు. ఈ శోభయాత్రలో చందనబోయినరమేష్, గోలి అంజి, దుండిగాల శివ, దయాకర్, బంటు రేణుక, బంటు దేవివరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దేవీ నవరాత్రి ఉత్సవాలు

*చింతలపాలెం అక్టోబర్ 13 ప్రభాతవార్త*



మండల పరిధిలోని వజినేపల్లి గ్రామంలో నవరాత్రుల్లో భాగంగా చివరి రోజు విజయదశమి రోజున అమ్మవారికి మాజీ సర్పంచ్ ఆవుల సైదేశ్వరరావు నాగలక్ష్మి దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారికి 9 రకాల నైవేద్యం ప్రసాదాలు సమర్పించారు. ఈ నవరాత్రి వేడుకలతో గ్రామం అంతా పండుగ వాతావరణం సంతరించుకుంది. చివరిరోజు వేలం పాటలో అమ్మవారికి అలంకరణ చేసిన చీరెను రూ.9 వేలకు సైదేశ్వరరావు దంపతులు దకి ౹ంచుకున్నారు. అట్టి చీరెను ఊరుమొత్తం సభ్యులుగా చేసి డ్రా నిర్వహించి గెలిచిన వారికి అమ్మవారికి అలంకరించిన చీరెను బహుమతిగా అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేసి గ్రామంలో ప్రతి ఒక ౹రు ఆయురారోగ్యాలతో, పాడి పంటలతో సుఖంగా ఉండాలన్నారు. ఈ మహోత్సవ వేడుకలలో గ్రామ పెద్దలు, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మూగ చెవిటి చిన్నారికి లయన్స్‌క్లబ్ చేయూత

### - రూ.18 లక్షల విలువ గల ఆపరేషన్ ఉచితంగా చేసిన శ్రీరావూస్ హాస్పటల్

*నేరేడుచర్ల అక్టోబర్ 13 ప్రభాతవార్త*




నేరేడుచర్లకు చెందిన మూగ చెవిటి అంగవైకల్యం గల కార్తీక్‌కు లయన్ స్‌క్లబ్ చేయూతనిచ్చి హైద్రాబాద్‌లో జూబ్లిహిల్స్‌లోని శ్రీరావూస్ హాస్పటల్ సహాకారంతో సుమారు రూ.18 లక్షల విలువ గల ఆపరేషన్‌ను ఉచితంగా చేయించి అంగవైకల్యంను తొలగించడం అద్భుతమని పలువురు కొనియాడుతున్నారు. నేరేడుచర్లలో పేదరికంలో ఉన్న గుండు గురుమూర్తి కృష్ణవేణి దంపతుల కుమారుడు కార్తీక్‌కు చిన్నతనంలోనే మూగ చెవిటి అంగ వైకల్యంతో బాధపడుతుండగా ఆ కుటుంబం స్థానిక లయన్స్ క్లబ్ దృష్టికి తేగా లయన్ స క్లబ్ హైద్రాబాద్‌లోని శ్రీరావూస్ జూబ్లిహిల్‌లో గల ఈఎన్‌టి హాస్పటల్ వారిని సంప్రదించగా ఆరు నెలల్లో మూడు ఆపరేషన్లు చేయవలసి ఉండగా డాక్టర్ సిరి సహకారంతో హాస్పటల్ యాజమాన్యాన్ని ఒప్పించి ఆరు నెలల కాలంలో రూ.18 లక్షల విలువ గల ఆపరేషన్‌ను మూడు సార్లు చేసి చెవిలో కాక్లై ట్ల్ ఇంప్లాంట్స్ అమర్చారు. లక్షల విలువైన ఆపరేషన్‌ను ఉచితంగా చేసిన హాస్పటల్ యాజమాన్యానికి, డాక్టర్ సిరికి లయన్ స క్లబ్ కృతజ్ఞతలు తెలిపారు. ఆపరేషన్‌ను విజయవంతంగా పూర్తి చేసి చిన్నారి కార్తీ్క్ అంగవైకల్యం తొలగించడం పట్ల లయన్స్ క్లబ్ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ ఈ ఆరు నెలల కాలంలో పేద కుటుంబానికి కార్తీక్ ఆపరేషన్‌కు పరీక్షల కోసం, ఆపరేషన్ తర్వాత ఖర్చుల నిమిత్తం లయన్స్ క్లబ్ రూ.30 వేలను పేద కుటుంబానికి నేడు అందజే శారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు జిలకర రామస్వామి, జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్‌రెడ్డి, మాజీ జోన్ చైర్మన్ యడవెల్లి సత్యనారాయణరెడ్డి, మా జీ అధ్యక్షులు సుంకర క్రాంతికుమార్, ఉపాధ్యక్షులు గుండా సత్యనారాయణ, కోశాధికారి ఎస్‌కె.యూసుఫ్, సభ్యులు కీత కనకయ్ య, ఉప్పాల లక్ష్మారెడ్డి, బోనగిరి అంజయ్య, చిలకరాజు శ్రీను, కార్తీక్, కొణతం రామనర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామకృష్ణ సాయి మందిరంలో ప్రత్యేక పూజలు చేసిన వనపర్తి జిల్లా జడ్జి

*రాజాపేట, అక్టోబర్ 13 ప్రభాతవార్త :*

రాజాపేట మండల కేంద్రంలోని మహిమాన్విత శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో దసరా పండుగ రోజు శనివారం షమీ పూజ సందర్భంగా వనపర్తి జిల్లా కోర్టు జడ్జి అకిరెడ్డి శ్రీలత బాలరాజు దంపతులు, డోర్నకల్ ప్రభుత్వ వైద్యాధికారిని కొత్త సద్విజ రాహుల్ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ వారికి వేద ఆశీర్వచనం, చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. మండల ప్రజలకు ఈ సందర్భంగా వారు దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా దుర్గామాత నిమజ్జన వేడుకలు

*తుర్క పల్లి ప్రభాతవార్త:*

తుర్కపల్లి మండలం పల్లె పహాడ్ గ్రామంలో గ్రామపంచాయతీ ఆవరణలో శ్రీ దుర్గా భవాని సేవా సమితి ఏర్పాటు చేసిన దుర్గామాత మండపం వద్ద ఏర్పాటు చేసిన దుర్గామాతకు గత పది రోజులుగా ప్రత్యేక పూజలు నిర్వహించి ఆదివారం నిమజ్జన కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతిరోజు అమ్మవారిని రోజు అలంకరణతో అంగరంగ వైభవంగా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పది రోజుల కార్యక్రమాలకు గ్రామ మాజీ సర్పంచ్ దంపతులు సోక్కుల మోహన్ రెడ్డి లత అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. విగ్రహ దాత సానాల బ్రహ్మేంద్ర చారి, వీరాచారి, విజయ, అమ్మవారికి పది రోజులకు పట్టుచీరల దాత భోగ శంకర్ చంద్రకళ, ప్రసాదాలు, కుంభం ప్రవీణ్ రెడ్డి స్రవంతి, దాతలు జాగిలాపురం బాలకృష్ణ సరిత, కుంభం వేణుగోపాల్ రెడ్డి, మంత్రి నవీన్, రాగుల మహేష్, భూశెట్టి అశోక్ గుప్తా భాగ్యలక్ష్మి, కొత్త అనిల్ కుమార్ గుప్తా, గాడిపెల్లి గణేష్, కవిత, దాసరి సురేష్, పత్తేపురం మహేందర్, పాంగల బాలస్వామి, పాంగళ బాలకృష్ణ, ముద్దు మల్ల సత్యనారాయణ రాణి, రామాచారి, తుమ్మెద గుండు సిద్దు కావేరి, ఉప్పల కనక చారి కళావతి, గుండు సాయికుమార్, పోలోజు విక్రమ్ లలిత్య, సనాల రామ్మూర్తి, అరుణ, గన్నోజునా భరత్ శరత్, పసుమల్ల హరిశంకర్ ద్విజ, కొత్త గొల్ల రాజు స్వప్న, జక్కు సుధాకర్ రెడ్డి, సుధారాణి, హనుమంత రెడ్డి ఉమా సుందరి, అల్వాల చంద్రయ్య, సత్యమ్మ, ఉపాస్వాది, మునగిల నడిపి గురవయ్య, బాలమణి సనాతన, పక్పోజు నరసింహ చారి పద్మ, అలివాల బాలకృష్ణ, పాంగల మైసమ్మ, పాంగల రాజు అమ్మవారి పూజలకు సహాయ సహకారాలను అందజేశారు. ఈ సందర్భంగా అందరినీ ఆలయ నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాళ్ల బండి లంకేశ్వరాచార్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## పొడిచేడు గ్రామంలో మూడున్నర దశాబ్దాల తర్వాత ఒకే దసరా

### -ఎమ్మెల్యే మందుల సామేలు ప్రత్యేక చొరవ

### -ఒకే దసరా జరుపుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేసిన గ్రామ ప్రజలు

*మోత్కూర్ ప్రభాతవార్త:*



మోత్కూర్ మండలంలోని పొడిచేడు గ్రామంలో 1988 నుండి 2023 వరకు సుమారు గత 36 సంవత్సరాలుగా పొడిచేడు గ్రామంలో రెండు పార్టీలుగా రెండు వర్గాలుగా చీలి దసరా పండుగను నిర్వహించుకునేవారు. దీనికి కారణం 1988లో అప్పటి తెలుగుదేశం గ్రామ పార్టీ అధ్యక్షుడు పొలిపురం అనంత రెడ్డి హత్య అనంతరం గ్రామంలో ఉన్న నెలకొన్న ఉద్రిక్తత పరిస్థితుల నేపథ్యంలో తెలుగుదేశం, కాంగ్రెస్ పార్టీలు వర్గాలుగా విడిపోయి తెలుగుదేశ పార్టీ వర్గానికి పేలపూడి సత్యనారాయణ చౌదరి, కాంగ్రెస్ పార్టీ వర్గానికి వంగాల సత్యనారాయణ నాయకత్వం వహిస్తూ గత సంవత్సరం వరకు 36 సంవత్సరాలుగా రెండు దసరా పండుగలు నిర్వహించుకుంటూ వచ్చారు. మారిన రాజకీయ నేపథ్యంలో ఈ సంవత్సరం రెండు దసరాలతో పాటుగా మూడవ దసరాను జరుపుకోవడానికి బీఆర్ఎస్ పార్టీ వారు సిద్దపడగా ఇట్టి విషయాన్ని గ్రామ పెద్దలు స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలు దృష్టికి తీసుకువెళ్లి ఒకే దసరా జరుపుకోవడానికి చొరవ తీసుకోమని కోరారు. ఈ విషయంపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సామేలు పోలీస్ ఉన్నతాధికారులను పిలిపించి పొడిచేడు గ్రామంలో ఒకే దసరా జరిగేలా అఖిలపక్షం నాయకులను పిలిపించి మాట్లాడి ఒకే దసరా జరిగేలా చూడాలని తెలిపారు. పోలీస్ ఉన్నత అధికారులు గ్రామంలోని అన్ని పార్టీల నాయకులను పిలిపించి ఒకే దసరా జరిగేలా నాయకులను ఒప్పించారు. అన్ని పార్టీల సహకారంతో గ్రామంలో ఒకే దసరా పండుగను ఘనంగా జరుపుకున్నారు. గత 36 సంవత్సరాలుగా రెండు పార్టీలుగా, రెండు వర్గాలుగా రెండు దసరాలు జరిగిన పొడిచేడు గ్రామంలో ఈ సంవత్సరం ఒకే దసరా జరుపుకోవడం పట్ల గ్రామంలోని ప్రజలు, అన్ని పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళలు, యువత, హైదరాబాద్‌లో నివసిస్తున్న పొడిచేడు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని సంతోషం, సంబురం వ్యక్తం చేశారు. ప్రత్యేక భద్రత బలగాల పర్యవేక్షణలో చౌటుప్పల్ ఏసీపీ మధుసూదన్ రెడ్డి, అడిషనల్ డిసిపి లక్ష్మీ నారాయణ, రామన్న పేట సీఐ ఎన్.వెంకటేశ్వర్లు, మోత్కూర్ ఎస్సై నాగరాజు, మోత్కూర్ పోలీస్ సిబ్బంది పండుగ రోజున గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, అల్లర్లు లేకుండా శాంతిభద్రతల మధ్య ప్రశాంత వాతావరణంలో గ్రామ ప్రజలు పండుగను జరుపుకున్నారు. గ్రామంలో ఒకే దసరా పండుగ జరుపుకోవడానికి ప్రత్యేక చొరవ చూసిన ఎమ్మెల్యే మందుల సామేలుకి, పోలీస్ ఉన్నతాధికారులకు పొడిచేడు గ్రామ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు, అభినందనలు తెలియజేశారు.

# దుర్గాభవాని ఆశిస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి

..ఎమ్మెల్యే బాలు నాయక్



**చింతపల్లి,13అక్టోబర్,ప్రభాతవార్త:** దుర్గాభవాని ఆశిస్సులతో ప్రజలు శుభిక్షంగా ఉండాలని ఎమ్మెల్యే బాలు నాయక్ దసరా నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా చింతపల్లి మండల కేంద్రంలోని శివాలయ ప్రాంగణం వద్ద ఏర్పాటు చేసిన దుర్గాభవాని విగ్రహం వద్ద ఆదివారం దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కమిటి సభ్యులు వారిని ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు.దుర్గమ్మ అనుగ్రహంతో నియోజకవర్గ ప్రజలు సిరి సంపదలతో, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. దుర్గాభవాని ఆశిస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఎమ్మెల్యే కోరారు.ఈ కార్య క్రమంలో నల్లగొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ఖాన్,మండల అధ్యక్షులు నాగభూషణం,మార్కెట్ కమిటీ చైర్మన్ అలివేలు సంజీవరెడ్డి, మాజి ఎంపిపి భవాని పవన్ కుమార్,అంగిరేకుల గోవర్ధన్, మాజి ఎంపిటిసి సదానందం, గోవిందు గిరి, కాసారపు శ్రీనివాస్,రియాజ్ పాషా,నర్సింహా ,మోర వెంకటరమణ,గ్రామశాఖ అధ్యక్షులు గోవిందు రవి,ప్రజా ప్రతినిధులు నాయకులు, వివిద అనుబంధ సంఘాల నాయకులు,యువజన విభాగ నాయకులు,గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# వేలంలో భారీ ధర పలికిన మహాలక్ష్మి అమ్మవారి చీర

*చండూరు రూరల్,13అక్టోబర్,ప్రభాతవార్త:*



దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలో గల గొల్లగూడెం గ్రామంలో రాక్స్టార్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి మండపం వద్ద ఆరవ రోజు మంగళవారం మహాలక్ష్మి అమ్మవారు ధరించిన చీరను శుక్రవారం నిర్వహించిన వేలం పాటలో ఒక లక్ష,20 వేల 16 రూపాయల వేలంపాటతో నరాముల నగేష్ యాదవ్ దక్కించుకున్నారు. అదేవిదంగా అమ్మవారు ధరించిన ముక్కుపుడకను రవిగౌడ ₹45,016 రూపాయలకు వేలంపాటలో దక్కించుకున్నారు.గ్రామ మాజి ఉప సర్పంచ్ బోయిని రాఘవరాజుయాదవ్ అమ్మవారు ధరించిన చీరను వేలంలో రూ.28116లకు సొంతం చేసుకున్నారు.అత్యంత ఘనంగా జరుగుతున్న ఈ ఉత్సవాల్లో గ్రామానికి చెందిన మాజి ఉప సర్పంచ్ బోయిని రాఘవరాజుయాదవ్తోపాటు,గ్రామ పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.

# దుర్గామాత ఆశీస్సులు అందరిపై ఉండాలి

*నకిరేకల్ 13 ప్రభాతవార్త*



నకిరేకల్ మండలంలో ఘనంగా నవరాత్రి ఉత్సవాలు నిర్వహించు కుంటున్నారు. నకిరేకల్ పట్టణంలోని కుమ్మరి బజారులో ఏర్పాటు చేసిన కనకదుర్గ అమ్మవారి పూజా కార్య క్రమంలో పాల్గొని నియోజకవర్గ ప్రజలందరూ సుఖ శాంతులతో ఉండాలని ఆ దుర్గామాతను వేడుకున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు దుర్గామాత మాల ధారణ స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# లతీఫ్ షా ఉల్లా ఖాద్రి ఉర్సు ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి

లతీఫ్ షా ఉల్లా ఖాద్రి ఉర్సు ఉత్సవాల గోడపత్రిక ఆవిష్కరణ



**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త** నల్గొండ పట్టణంలోని క్లాక్ టవర్ సమీపంలో గల హజరత్ సయ్యద్ లతీఫ్ షా ఉల్లా ఖాద్రి ఉర్సు ఉత్స వాలకు కావాల్సిన ఏర్పాట్లు చేస్తున్నట్లు నల్గొండ మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఉర్సు ఉత్సవాలకు సంబంధించి ఆదివారం ఉర్సు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గోడపత్రిక ఆవిష్కరించారు. ఈ నెల 17 నుంచి జరిగే ఉర్సు ఉత్సవాలలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా లోటుపాట్లు లేకుండా ఉర్సు ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోవాలని దర్గా కమిటీని కోరారు. ఉర్సు ఉత్సవాలకు అన్ని రకాల సదుపాయాలు మున్సిపాలిటీకి కల్పిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు నవీన్‌గౌడ్, ఇబ్రహీం, సయ్యద్ సమద్, ఉత్సవ కమిటీ సభ్యులు ఇంతియాజ్ హుస్సేన్ ఖాన్ బాయ్, జియా, సయ్యద్ ఇర్ఫాన్, ఇనందర్ ముతవల్లీలు, సయ్యద్ సమీవుల్లా ఖాద్రి, సయ్యద్ గౌస్ ఉల్లాఖాద్రి, సల్మాన్ ఖాద్రి, సయ్యద్ ఉబేద్ ఖాద్రి, తబరేజ్ ఖాద్రి తదితరులు దర్గా కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

# ఘనంగా దసరా వేడుకలు

*నకిరేకల్ 13 ప్రభాతవార్త*



నకిరేకల్ పట్టణంలో దసరా ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఉత్సవాల్లో ఎమ్మెల్యే వీరేశం పాల్గొని శివాలయంలో సాయిబాబా గుడిలో కనకదుర్గ అమ్మవారి ఆలయంలో వేద పండితుల సమక్షంలో జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వీరేశం మాట్లాడుతూ నకిరేకల్ నియోజకవర్గ ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. నకిరేకల్ నియోజకవర్గ ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో శాంతి సౌభాగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ మేరకు ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నానని అన్నారు. ఈ విజయదశమి పండుగ సందర్భంగా ప్రజలందరికి విజయాలు కలగాలని అమ్మవారిని కోరుకున్నానని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. ఈ విజయ దశమి వేడుకలలో చామల శ్రీనివాస్, పూజర్ల శంబయ, నకిరేకల్ మున్సిపల్ చైర్మెన్ రజిత శ్రీనివాస్‌గౌడ్, వైస్ చైర్మెన్ ఉమారాణి కృష్ణమూర్తి, పన్నాల రాఘవరెడ్డి, పిఏసిఎస్ చైర్మెన్ వెంకటేశ్వరరావు, కౌన్సిలర్లు, మండల పార్టీ అధ్యక్షులు, వివిధ హోదాలో ఉన్న నాయకులు అధికారులు పాల్గొన్నారు.

# పిఆర్‌టియు టిఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా సంగెమ్ వెంకట్‌మోహన్



**నకిరేకల్ 13 ప్రభాతవార్త** ప్రొగ్రెసివ్ రికగ్నసైడ్ టీచర్ యూనియన్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా నకిరేకల్ నివాసి హిందీ ఉపాధ్యా యుడు సంగేమ్ వెంకటమోహన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. హైదరాబాద్ షమీర్‌పేటలో జరిగిన రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో పిఆర్‌టియు నూతన శాఖను ఎన్నుకున్నారు. వెంకట్‌మోహన్ కేతిపల్లి మండలం చెరుకుపల్లి ఉన్నత పాఠశాలలో హిందీ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కొరకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. తన ఎన్నికకు సహకరించిన జిల్లా అధ్యక్షుడు పనికుమార్, ప్రధాన కార్యదర్శి మేకల జనార్ధన్‌రెడ్డి, కేతుపల్లి మండల అధ్యక్షుడు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి జిల్లా రమేష్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.




# వేలంలో భారీ ధర పలికిన మహాలక్ష్మి అమ్మవారి చీర

*చండూరు రూరల్,13అక్టోబర్,ప్రభాతవార్త:*



దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలో గల గొల్లగూడెం గ్రామంలో రాక్‌స్టార్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి మండపం వద్ద ఆరవ రోజు మంగళ వారం మహాలక్ష్మి అమ్మవారు ధరించిన చీరను శుక్రవారం నిర్వహించిన వేలం పాటలో ఒక లక్ష,20 వేల 16 రూపా యల వేలంపాటతో నరా ముల నగేష్ యాదవ్ దక్కించుకున్నారు. అదేవిదంగా అమ్మవారు ధరించిన ముక్కుపుడకను గ్రామ మాజి ఉప సర్పంచ్ బోయిన రాఘవరాజుయాదవ్ 45వేల 16 రూపాలు వేలం పాడి దక్కించుకున్నారు.అత్యంత ఘనంగా జరుగుతున్న ఈ ఉత్సవాల్లో గ్రామానికి చెందిన శ్యామ్, మహేష్, సురేష్, ఆంజనేయులు, మల్లయ్య,హనుమంతు,వెంకన్న,నరసింహ,యాదయ్య, ఆర్.రవి, వెంకన్న, సత్యం,నవీన్,ఎస్,నరసింహ,తదితరులు పాల్గొన్నారు.

# రేణుక ఎల్లమ్మ దేవాలయ నిర్మాణానికి విరాళం

*చండూరు రూరల్,13అక్టోబర్,ప్రభాతవార్త:*



బంగారిగడ్డ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి ఆలయ నిర్మాణానికి గ్రామానికి చెందిన సుంకరి చంద్రశేఖర్ గౌడ్ తనవంతుగా రూ.10,121ల విరాళం అందజేశారు.ఈ కార్యక్రమంలో సుంకరి రాములు గౌడ్,కర్నాటి యాదయ్యగౌడ్, బోయపల్లి రాజుగౌడ్,తలారి ముత్తయ్య,ఇరిగి నరసింహ,ఇరిగి సాల్మన్,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దసరా పండుగ వేడుకలు

*చండూరు రూరల్,13అక్టోబర్,ప్రభాతవార్త:*

మండల వ్యాప్తంగా దసరా పండుగ వేడుకలను శనివారం ఘనంగా జరుపుకున్నారు. ప్రతి గ్రామంలో సాంప్రదాయబద్ధంగా జమ్మిచెట్టుకు పూజలు ఆచరించారు.దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయాల్లో సందర్శకులతో సందడి నెలకొన్నది.కుటుంబ సమేతంగా ప్రజలు జమ్మిచెట్టుకు పూజలు నిర్వహించి జమ్మి ఆకులతో అలయ్ బలయ్ అన్న అనుభూతిని పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తోకల చంద్రకళవెంకన్న, కౌన్సిలర్లు కోడి వెంకన్న, మంచుకొండ కీర్తి సంజయ్, గుంటి వెంకటేశం, నాయకులు కార్య రామ్మూర్తి,కల్లెట్ల మారయ్య, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది ఏకాలపు రామచంద్రం, బోడ రాము, గురుజ మహేష్,తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా దసరా వేడుకలు

## హిందు ఉత్సవ సమితి అధ్వర్యంలో రావణ దహనం

*మిర్యాలగూడ, అక్టోబర్ 13 ప్రభాతవార్త*

మిర్యాలగూడ నియోజకవర్గం వ్యాప్తంగా దసరా వేడుకలను ప్రజలు అనందోత్సవాల నడుమ ఘనంగా జరుపుకున్నారు. నవరాత్రి వేడుకల్లో భాగంగా తొమ్మిది రోజులుగా వాడవాడల్లో కనకదుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలతో భక్తి భావం కొనసాగింది. దసరా వేడుకలకు పట్టణంలోని ఎన్ఎస్పి క్యాంపు ప్రత్యేకత చాటింది.హిందూ ఉత్సవ సమితి అధ్వర్యంలో దశకంటుడు రావణ సంహారం నిర్వహించారు.దశ కంటున్ని ప్రతిమకు భారీస్థాయిలో బాణాసంచా అమర్చి టపాకాయల ఉత్సవం జరిపారు. చిన్న పెద్ద కుటుంబం అంత కొత్త దుస్తులుఅధించి సాయంత్రం జమ్మి వేడుకల్లో పాల్గొని పాలపిట్ట దర్శనం చేసుకొని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలోఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్), హిందు ఉత్సవ కమిటి అధ్యక్షుడు యడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, ప్రధానకార్యదర్శులు పురుషోత్తంరెడ్డి, లక్ష్మారెడ్డి, చిలుకూరి శ్యామ్, సాధినేని శ్రీనివాస్‌రావు, అల్లుబెల్లి అమరేందర్‌రెడ్డి, గాయం ఉపేందర్‌రెడ్డి, డిసిసి అధ్యక్షులు శంకర్‌నాయక్, దేగల విటి, 25వ వార్డు గోదాల జానకీరామ్‌రెడ్డి, ఉత్సవ కమిటి కార్యదర్శులు చిల్లంచర్ల అభి,పాచిపాక శంకర్, కౌన్సిలర్లు అనిత, నాగలక్ష్మి, అమృతం దుర్గాసత్యం,చిలుకూరి రమాదేవిశ్యామ్ తదితరులు పాల్గొన్నారు.



# అనాధ పిల్లలకు ఆహారం అందజేసిన పుల్లూరు ఉపేందర్

*రాజాపేట, అక్టోబర్ 13 ప్రభాతవార్త :*

లయన్స్ డిస్ట్రిక్ట్ 320 డి రీజియన్ చైర్ పర్సన్ పుల్లూరు ఉపేందర్ ఆధ్వర్యంలో క్లబ్ సభ్యులు దసరా పండుగను అమ్మ జ్యోతి ఫౌండేషనన అనాథ శరణాలయంలో పిల్లలతో జరుపుకున్నారు. ఫౌండేషన్ అవసరాలకు సహకరిస్తూ క్లబ్ తరుపుణ రూ. 10 వేల విలువైన కిరణా సామాగ్రిని విరాళంగా అందించి వారితో సంతోషంగా గడిపారు. పిల్లలతో విలువైన సమయాన్ని గడపడం ఆనందాన్ని ఇచ్చిందన్నారు. మిఠాయిలు పంచి, వారి ముఖాల్లోని స్వచ్ఛమైన ఆనందాన్ని చూసి తమలో ఆనందాన్ని నింపుకున్నారు.పిల్లలు తల్లిదండ్రుల ప్రేమ, సంరక్షణ లేకుండా పెరుగుతున్నారనే వాస్తవాన్ని మనసుకు బాధ కలిగించిందని ఉపేందర్ చెప్పారు. తల్లిదండ్రుల ప్రేమ అనేది ప్రతి మనిషికి , ప్రతి జీవికి ప్రాథమిక అవసరమని, అది కోల్పోయిన వారికి జీవితం ముఖ్యంగా సవాలుగా ఉంటుందన్నారు. దసరా శుభ సందర్భంగా అమ్మ జ్యోతి ఫౌండేషన్ పట్ల క్లబ్ చూపిన సేవ, సంఘీభావానికి క్లబ్ చేస్తున్న స్వచ్ఛంద కార్యక్రమాలకు దుర్గామాత ఆశీస్సులు అందరికీ ఉండాలని అమ్మ జ్యోతి ఫౌండేషన్ నిర్వాహకులు కోరుకుంటూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ వేడుకల్లో లయన్ ఉపేందర్ పుల్లూరి, లయన్ అనంత కృష్ణ, లయన్ సంతోష్ జువ్వాడి తదితరులు పాల్గొన్నారు.




# రాజాపేటలో దుర్గామాతకు వనపర్తి జడ్జి శ్రీలత బాలరాజు దంపతుల ప్రత్యేక పూజలు

*రాజాపేట, అక్టోబర్ 13, ప్రభాతవార్త :*

రాజాపేట మండల కేంద్రంలో వివేకానందస్వామి పొట్టి శ్రీరాములు విగ్రహాల కూడలి వద్ద రాక్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొలువుదీరిన దేవిశ్రీ నవరాత్రి ఉత్సవాల దుర్గామాతకు మహబూబ్‌నగర్ జిల్లా వనపర్తి జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఆకిరెడ్డి శ్రీలత బాలరాజు దంపతులు, సున్నంబట్టి రాజు దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. పూజారి చలివేదుల రాజేశ్వర్ శర్మ మంత్రోచ్చరణలు చేస్తూ పూజా కార్యక్రమాన్ని నిర్వహించగా భక్తులు, నిర్వాహకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. జడ్జి బండారి శ్రీలత బాలరాజు దంపతులను, సున్నంబట్టి రాజు దంపతులకు శాలువా, జ్ఞాపికతో నిర్వాహకులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్జి కుటుంబ సభ్యులు అకిరెడ్డి రమేష్ సరళ, శివ దంపతులు, ఇతర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ, వేద ఆశీర్వచనం జరిగింది.

# విజయదశమి రోజు రాజాపేటలో వాహన పూజలు

*రాజాపేట, అక్టోబర్ 13, ప్రభాతవార్త :*

విజయదశమి పర్వదినం సందర్భంగా శనివారం వివిధ వాహనాలు కొనుగోలు చేసి పూజలు నిర్వహించారు. రాజాపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరం వద్ద ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ మంత్రోచ్చరణలు చేస్తూ సాంప్రదాయంగా వాహన పూజలు జరిపారు. అనంతరం ఆలయాలలో దర్శనం చేస్తున్నారు.

# శ్రీ రాజరాజేశ్వరిగా అమ్మలగన్న అమ్మ దర్శనం

*రాజాపేట, అకోటబర్ 13 ప్రభాతవార్త :*

దేవిశ్రీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం విజయదశమి రోజు అమ్మలగన్న అమ్మ దుర్గమ్మ శ్రీ రాజరాజేశ్వరి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా నిర్వాహకులు అమ్మవారిని శ్రీ రాజరాజేశ్వరి దేవిగా అలంకరించారు. ఎరుపు ఆకుపచ్చ చీరలతో ప్రత్యేకంగా అలంకారం చేయగా, పాల్గొన్న భక్తులు నవదుర్గ స్తోత్రం, శ్రీ రాజరాజేశ్వరి అష్టకం, శమి వృక్ష శోకాన్ని పఠించారు. వివిధ పూలతో అర్పించారు. ప్రసాదాలు, నైవేద్యాలు చూపించిన అనంతరం భక్తులకు ఆశీర్వచనం, తీర్థ ప్రసాదం వితరణ చేశారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పూజలు చేశారు.

# గంజాయి కలకలం

*రాజాపేట, అక్టోబర్ 13 ప్రభాతవార్త :*

రాజాపేట మండలం బేగంపేట గ్రామంలో గంజాయి విపరీతంగా యువత వినియోగిస్తున్నట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఆదివారం వారు మీడియాకు తమ ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో బేగంపేట సంఘటనలు కలకలం సృష్టిస్తున్నాయన్నారు. ఇట్టి గంజాయిని కొందరు వ్యక్తులు హైదరాబాద్ రసూల్ పుర నుండి తెస్తున్నట్లు వివరాలు చెప్పారు. గంజాయి వాడకం వల్ల ఓ వ్యక్తి మతి స్థిమితం కోల్పోపియ ఆసుపత్రి పాలైనట్లు చెబుతున్నారు. ఈ విషయంపై ప్రభుత్వం, పోలీసులు వెంటనే స్పందించాలని కోరుతున్నారు.

# ఘనంగా దసరా వేడుకలు -కొండంపేటలో ఫ్లెక్సీ వివాదం

*అడ్డగూడూరు, ప్రభాతవార్త:*

దసరా పండుగను మండలంలోని అన్ని గ్రామాల్లో శనివారము ఘనంగా జరుపుకున్నారు. విజయదశమి ఆయాగ్రామాల్లోని ఆలయాల్లో గ్రామ పెద్దలు ప్రత్యేక పూజలు నిర్వహించి శమీ పూజ చేశారు. అనంతరం ఒకరికొకరు జమ్మి ఇచ్చి పుచ్చుకొని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. చౌల్లరామారం గ్రామంలో బీఆర్ఎస్ మండల కొమ్మిడి అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి విజయదశమి వేడుకల్లో పాల్గొన్నారు. అదే గ్రామంలో దసరా పురస్కరించుకొని కమ్మంపాటి కుమార్ ఆధ్వర్యంలో వాలీబాల్, క్రికెట్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కొండంపేట గ్రామంలో విజయదశమి శుభాకాంక్షలు తెలుపుతూ బీఆర్ఎస్ గ్రామశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ ఫోటో కింద తుంగతుర్తి శాసనసభ్యుడిగా కోట్టించి పెట్టడంపై కాంగ్రెస్ నాయకులు అభ్యంతరం తెలపడంతో పొరపాటున జరిగిందని ఉద్దేశపూర్వకంగా రాయించలేదని బీఆర్ఎస్ నాయకులు తుడిచే ప్రయత్నంలో తుంగతుర్తి శాసనసభ్యులు అనే పదానికి టైపు అంటించారు. కాంగ్రెస్ నాయకులు పూర్తిగా ఫ్లెక్సీనే తీసివేయాలని పట్టుబట్టడంతో రెండు పార్టీల మధ్య వివాదం తలెత్తింది. దీంతో ఇరువర్గాలు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.






# ఘనంగా దసరా ఉత్సవాలు

*త్రిపురారం,13అక్టోబర్,ప్రభాతవార్త:*

శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మండల కేంద్రంతోపాటు వివిద గ్రామాల్లో కొలువైన దుర్గామాతను గత 9రోజులుగా వివిద అవతారాలలో ప్రత్యేకంగా అలంకరించి భక్తుల పూజలు అందుకున్న దేవి దసరా పండుగల సందర్భంగా దుర్గాదేవిగా భక్తులకు అభయప్రధానం చేశారు.శనివారం నిర్వహించిన దసరా ఉత్సవాల్లో భక్తులు రావణ దహనంతోపాటు జమ్మిచెట్టును పూజించి పాలపిట్ట దర్శనం చేసుకున్నారు.పాలపిట్ట దర్శనంతో అంతా శుభాలే జరగాలని ,విజయాన్ని కాంక్షిస్తూ వివిద కర్మాగారాలలో ఆయుధపూజ నిర్వహి ంచారు.విజయదశమి పండుగను పురస్కరించుకుని గ్రామాలలో కనకదుర్గమ్మ ఆలయాలను ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించడంతోపాటు గ్రామాల్లో పండుగ కోలాహలంగా జరిగింది. భవాని మాలధారణ స్వాములు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వఎ ించిన అనంతరం ఘనంగా శోభాయాత్ర నిర్వహించారు.భక్తులు సాంప్రదాయబద్ధంగా , శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించి బాణా సంచాతో సంబరాలు జరుపుకున్నారు.

# సిబ్బందికి నూతన వస్త్రాలు అందజేసిన జెల్ల పాండు పావని దంపతులు

*రాజాపేట, అక్టోబర్ 13 ప్రభాతవార్త :*

బేగంపేట గ్రామములో గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులకు జెల్ల పాండు - పావని దంపతుల ద్వారా శనివారం దసరా సందర్భంగా నూతన వస్త్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో బేగంపేట గౌడ సంఘం అధ్యక్షులు జెల్ల బాహుపేట, వెంకటయ్య, ప్యాట కిష్టయ్య, పులి సత్తయ్య, గడ్డమీది మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దసరా ఉత్సవాలు

*రాజాపేట, అక్టోబర్ 13 ప్రభాతవార్త :*

రాజాపేట మండలంలో దసరా పండుగ ఉత్సవాలు శనివారం ఘనంగా జరిగాయి. ఉదయం నుండే పండుగ వాతావరణం నెలకొంది. కొత్త బట్టలు ధరించి పాలపిట్ట దర్శనం చేసుకొని గ్రామంలోని ఆలయాలను సందర్శించారు. షమీ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఒకరికొకరు జమ్మిని పంచుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. రాజాపేటలోని శ్రీరామకృష్ణ సాయి మందిరంలో ఎప్పటిలాగే షమీ వృక్ష పూజను ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకటరామకృష్ణ ప్రసాద్‌శర్మ నిర్వహించారు. కంకణా ధారణ చేశారు. ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేసి జమ్మిని పంచిపెట్టారు. శ్రీరామకృష్ణ సాయి మందిరంలో ఆలయ శాశ్వత అధ్యక్షులు నంగునూరు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ట్రస్ట్, అభివృద్ధి సేవా కమిటీ సభ్యులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పసుపు కుంకుమ అక్షింతలతో షమీ పూజ సందర్భంగా శ్లోకాన్ని రాయించి శమీ వృక్ష ప్రదక్షిణ చేయించి పండుగ విశేషతను వివరించారు.

# వడి బియ్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్న బీర్ల అనిత

*రాజాపేట, అక్టోబరన 13 ప్రభాతవార్త :*



రాజాపేట మండల కేంద్రంలోని రాక్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొలువుదీరిన దేవిశ్రీ నవరాత్రి ఉత్సవాల దుర్గామాత అమ్మవారి వద్ద ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సతీమణి బీర్ల అనిత వడిబియ్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె ప్రత్యేక పూజలు చేశారు. నిర్వాహకులు ఆమెను సత్కరించారు.

# ఘనంగా దసరా పండుగ

## - గరిడేపల్లిలో జమ్మిచెట్టు వద్ద గందరగోళం

గరిడేపల్లి, అక్టోబర్ 13 ప్రభాతవార్త

మండలంలో శనివారం దసరా పండుగను ఘనంగా జరుపుకున్నారు. ప్రతి గ్రామంలో జమ్మిచెట్టుకు పూజలు నిర్వహించి అనంతరం జమ్మి ఆకులను పరస్పరం పంచుకుని తమ ఆత్మీయతను చాటుకున్నారు. కీతవారిగూడెం గ్రామంలో జమ్మిచెట్టుకు ప్రత్యేక పూజలను గ్రామ పూజారి శ్రీరామభద్ర శర్మ గ్రామపెద్దల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన గరిడేపల్లిలో జమ్మిచెట్టు వద్ద పూజలు నిర్వహించకుండానే జనం ఎగబడటంతో జమ్మిచెట్టును లాగివేయటంతో కొద్దిసేపు గందరగోళం



నెలకొంది. జమ్మిచెట్టుకు పూజ నిర్వహించకుండానే జమ్మిచెట్టును లాగేయటంపై అక్కడికి వచ్చిన గ్రామప్రజలు, భక్తులు అసంతృప్తికి గురై య్యారు. వచ్చే ఏడాది అయినా గరిడేపల్లిలో జమ్మిచెట్టుకు పూజ నిర్వ హించేవిధంగా ప్రత్యేకమైన ఏర్పాట్లు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# ఘనంగా దుర్గాదేవి నిమజ్జన శోభాయాత్ర

పెన్‌పహాడ్,13అక్టోబర్,ప్రభాతవార్త:

దేవీ నవరాత్రుల సందర్భంగా మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన దుర్గాదేవి మండపాలలో నవరాత్రులు ముగిసిన సందర్భంగా అమ్మవారి నిమజ్జన శోభాయాత్ర ఆదివారం ఘనంగా నిర్వహించారు.మండల కేంద్రంలోని మీ సేవ వద్ద యాదవ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి నిమజ్జన శోభాయాత్ర గ్రామంలోని ప్రధాన వీధులగుండా ఊరేగిస్తూ పులిహోర ప్రసాదాలు పంచిపెడుతూ ముందుకు సాగారు.కార్యక్రమంలో మహిళలు నృత్యాలు చేస్తూ అమ్మవారికి వీడ్కోలు పలికారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించామని ,అన్నదానం,కుంకుమార్చనలు భక్తులు,ప్రజల సహాయ సహకారాలతో నిర్వహించినట్లు తెలిపారు.ఆఖరిరోజైన ఆదివారం నవరాత్రులలో అమ్మవారికి ధరింపజేసిన చీరలను,లడ్డూ వేలంపాట నిర్వహించామని తెలిపారు.ఈ వేలం పాటలో లడ్డూను మున్నా కొమ్ములు,ఒకటవరోజు చీర జేర్పుల సైదులు,2వ రోజు చీర నీలకంఠం వెంకటేశ్వర్లు, మూడోరోజు



మున్నా రమేష్,4వ రోజు పంతం సందీప్, ఐదవ రోజు గుండెబోయిన చిన్నమల్లయ్య,ఆరవరోజు చిత్రం రాజు,7వ రోజు తండ శశి, 8వ రోజు దిడ్డి పెదలింగయ్య, 9వ రోజు చీర చిత్రం రాజులు తక్కించుకున్నారని అదేవిదంగా శోభయాత్ర సందర్భంగా పులిహోర బియ్యం 50 కెజిలు అందించిన దాత మెంతనబోయిన శ్రీను నిర్మల దంపతులకు కమిటి సభ్య కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మెంతనబోయిన మల్లేష్,ముండ్ల గోపి,గుండెబోయిన సంతోష్, గుండెబోయిన మల్లయ్య, మున్నా రవి, మున్నా కొమ్ములయ్య, మెంతనబోయిన లోకేష్, వెన్న ప్రదీప్, జేర్పుల సైదాచ చిత్రం రాజు, దిడ్డి వరుణ్; మామిడి నాగవీర,స్థానిక మహిళలు ,ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగం సాధించినవారికి ఘన సన్మానం

పెన్‌పహాడ్,13అక్టోబర్,ప్రభాతవార్త:

మండల పరిధిలోని చీదెళ్ల గ్రామంలో ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన ఉద్యోగ ఫలితాల్లో ప్రభుత్వ ఉద్యోగం సాధించిన గ్రామ యువకుల సన్మాన కార్యక్రమాన్ని ఆదివారం మడ్డి అంజిబాబు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.నూతనంగా ఉద్యోగం పొందిన గుడిపూడి రామాంజనేయులు,గండు సతీష్,విలాసకవి సాయిరాం,మర్రిపల్లి సీతారామములు, మర్రిపల్లి ఉమేష్,మునగలేటి జానయ్య, గొబ్బి పద్మలను మాజి ఎంపిటిసి సభ్యులు జూలకంటి వెంకట్‌రెడినడ పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో యువత విద్య,ఉద్యోగం వైపు మరలడానికి గ్రంథాలయ ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు.గ్రామంలో ప్రభుత్వ ఉద్యోగం సాధించినవారు విద్యార్థులకు తగిన సూచనలు అందించి మరింతమందిని ఉద్యోగులుగా తయారు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జూలకంటి



శ్రీనివాస్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, సత్తిరెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి,మాజి సర్పంచ్ కొండమీది వెంకన్న,బొమ్మిరెడ్డి గోపిరెడ్డి,గుర్రం లక్ష్మారెడ్డి, లవకుశరెడ్డి, గుడిపూడి వీరయ్యగౌడ్, బాలకృష్ణ,ఎల్లయ్య,గుడిపూరి శ్రీనివాస్, సైదిరెడ్డి,సంతోష్‌గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దసరా వేడుకలు

పెన్‌పహాడ్,13అక్టోబర్,ప్రభాతవార్త:



మండల వ్యాప్తంగా దేవీ నవరాత్రి వేడుకలు ,దసరా పండుగ వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. అన్ని గ్రామాల్లో శమీ వృక్ష పూజను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.పూజ కోసం ఊరంతా కదలివచ్చింది.ఎన్నోఏళ్లుగా కొనసాగుతున్న సాంప్రదాయం ప్రకారం స్వర్గీయ రంగినేని ధర్మారావు ఇంటివద్దనుండి డప్పు చప్పుళ్లతో మేలతాళాల నడుమ ఊరేగింపు నిర్వహించి స్థానిక పశువైద్యశాల ఆవరణలో ఏర్పాటు చేసిన జమ్మిచెట్టు వద్దకు చేరుకొని పురోహితులు ఇరువంటి విజయ్‌కృష్ణ శర్మ చేతులమీదుగా జమ్మిచెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం జమ్మి ఆకులను ఒకరికొకరు అదించుకుని విజయదశమి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజి మార్కెట్ చైర్మన్ తూముల భుజంగరావు, రంగినేని సునీల్‌రావు, రంగనేని లక్ష్మికాంతరావు, శనగాని రాంబాబు గౌడ్, రంగినేని దామోదర్‌రావు, రంగినేని కిషోర్,నీలకంఠం రవీందర్,గ్రామ పెద్దలు,పెద్ద ఎత్తున మహిళలు,యువకులు, చిన్నారులు ,తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

అడ్డగూడూరు ప్రభాతవార్త:

మండలంలోని చిర్రగూడూరు బీఆర్ఎస్ గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షుడు శ్రీరాముల కనకయ్య ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. ఆదివారం కనకయ్య కుటుంబానికి మాజీ జెడ్పిటీసీ జ్యోతి అయోధ్య రూ.10వేలు, మండల బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి రూ.5వేలు, మాజీ సర్పంచ్ కమ్మంపాటి పరమేష్ రూ.5వేలు అందజేశారు. ఎస్సీ సెల్ గ్రామ శాఖ అధ్యక్షునిగా కనకయ్య పార్టీకి అందించిన సేవలను వారు గుర్తుకు చేసుకున్నారు. అంతకుముందు బీపీఎం చిత్తలూరు మురళీకృష్ణ రూ.10వేలు బాధిత కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శ్రీరాముల నరసయ్య, కమ్మంపార్టీ సోమన్న, శ్రీరాముల ప్రదీప్, గ్రామస్తులు చిత్తలూరి ప్రశాంత్, అన్నమయ్య, రాము, శివ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.






# రాజరాజేశ్వరి దేవిగా సంతోషి మాతా

ప్రభాతవార్త, సూర్యాపేట :



దేశిశరన్నవరాత్రి ఉత్స వంలో భాగంగా చివరి రోజు శనివా రం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో శ్రీ సంతోషిమాత శాంత స్వరూపిణైన శ్రీ రాజరాజేశ్వరి దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చింది. ఈ సందర్భంగా దేవాలయం అర్చకులు బట్టారం వంశీకృష్ణ శర్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చండీ హోమం, రుద్రహోమంతోపాటు భవాని మాల ధారణ స్వాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం నాలుగు గంటలకు దేవాలయ మండపంలో షమీ పూజ కార్యక్రమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సంతోషిమాత దేవాలయ అధ్యక్ష కార్యదర్శులు నూకా వెంకటేశం గుప్తా, బ్రాహండ్లపల్లి మురళీధర్, పబ్బా ప్రకాష్, నరేంద్రుని విద్యాసాగర్‌రావు, గోపారపు రాజు, మహంకాళి ఉపేందర్, బ్రాహ్మణపల్లి బ్రహ్మయ్య, దేవరశెట్టి సోమయ్య, బోనగిరి విజయకుమార్, జగదీశ్వరి కరకరత్నం, దేవాలయం బచ్చు పురషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ కార్యాలయంలో ఆయుధపూజ

ప్రభాతవార్త, సూర్యాపేట :



విజయదశమి పర్వదినం సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయుధ పూజను ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఎస్పీ సన్ ప్రీత్ సింగ్, అదనపు ఎస్పి నాగేశ్వరరావు, జనార్ధన్ రెడ్డి తదితరలు ఆయుధ పూజలు పాల్గొన్నారు. దుర్గాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పోలీస్ సిబ్బందికి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి రవి, ఏఆర్ డిఎస్పి నరసింహ, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్‌పెక్టర్ వీర రాఘవులు, ఆర్ఐ నారాయణ రాజు, ఆర్ఎస్ఐలు సురేష్, సాయిరాం, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ఆధ్వర్యంలో బహుమతులు

గరిడేపల్లి,అక్టోబర్ 13 ప్రభాతవార్త

మండల పరిధిలోని పొనుగోడు గ్రామంలో బతుకమ్మ ఉత్సవాల్లో భాగంగా మహిళలకు బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆదివారం బహుమతులు అందచేశారు. ఈసందర్భంగా బిఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి రాంసైదులు మాట్లాడుతు కెసిఆర్ నాయకత్వంలో బతుకమ్మ పండుగ ఖ్యాతి ఎల్లలు దాటిందన్నారు. నిరంతరం తెలంగాణ అభివృద్ధికోసం పాటుపడిన వ్యక్తి కెసిఆర్ అని తెలిపారు. గ్రామంలో ప్రతి గడప నుంచి బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొన్న ఆడపడుచులకు అందించే బహుమతులు మరింత ఉత్సాహాన్ని నింపుతాయని తెలిపారు. కార్యక్రమంలో గూడిపూరి ప్రసాద్, నందిపాటి వేణు, పంగా సందీప్, రాంమధు, శ్రీకా ంత్‌పాల్గొన్నారు.



# స్వర్ణగిరిలో ఏకాదశి సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు

## -అంగరంగ వైభవంగా శ్రీ వెంకటేశుడి కళ్యాణ మహోత్సవం



*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*

శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం, శరత్‌ఋతువు, అశ్వయాజ మాసం శుక్లపక్ష ఏకాదశి ఆదివారం చతుర్దశ భువనాధీశుడైనా స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామివారికి వేకువజామున సుప్రభాత సేవ నిర్వహించి, శ్రీ మహాలక్ష్మి అమ్మవారు కొలువుదీరినటువంటి ముప్పది మూడు కోట్ల దేవతలు, గోపృష్ఠ దర్శనం చేయించి, శ్రీ వెంకటేశ్వర స్వామికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రాలతో బంగారు బావి నుండి సువర్ణ బిందె తీర్థమును తీసుకువచ్చి ఏకాదశిని పురస్కరించుకొని స్వామివారికి పంచామృతాలతో పసుపు, సుగంధ ద్రవ్యాలతో నవ కలశాలతో విశేష అభిషేక సేవను నిర్వహించి, భూలోక వైకుంఠపురి అయినటువంటి స్వామివారి దివ్యక్షేత్రంలో శ్రీ స్వామివారి తిరుమేనికి ధరింపచేయడం కోసం మేల్ చాట్ వస్త్ర సేవలో జరీ అంచు కలిగిన పట్టు పంచలు, పట్టు పంచలు, పట్టు కండువాలను ఆలయ పురవీధులలో ఊరేగింపుగా తీసుకొని వచ్చి స్వామివారికి సమర్పించి, స్వామివారికి వేయి నామాలు స్తుతిస్తూ సహస్ర నామార్చన నిర్వహించి శ్రీ పద్మావతి అమ్మవారిని ఆలయంలోని లక్ష్మీ మండపంలో కొలువు తీర్చి నవకలశ పూర్వక పంచామృతాభిషేకం చేసి స్వర్ణగిరి క్షేత్రంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 9వ రోజున శ్రీమాతా శ్రీ రాజ్యలక్ష్మి స్వరూపంలో భక్తులకు దర్శనమివ్వగా రాజ్యలక్ష్మి అమ్మవారికి మంగళ హారతులు సమర్పించి, స్వర్ణగిరి శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి పట్టు పితాంబరాలు అందజేసి మనీ మాయ శోభిత స్వర్ణ ఆభరణాలతో, సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి శ్రీశారి వైభవోత్సవ మండపం నందు శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని తిలకించి భక్తులు మంత్రముగ్ధులై ఇలా అండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్నప్రసాద వితరణలో సుమారు 4,600 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. అది మాద్యంతరాహితుడైన స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామివారిని మాడవీధులలో శోభాయ మాలంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామ స్మరణాలతో మేళతాళ మృదంగా మంగళ ధనుల మధ్య శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించి, శ్రీ పద్మావతి గోదావేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీపాల మధ్య ఉయ్యాలలో ఆసీనులై భక్తులకు దర్శనం ఇచ్చారు. అర్చక స్వాములు వేద మంత్రం చరణాలతో శ్రీ స్వామివారికి మంగళహారతి సమర్పించారు. ఆదివారం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి, స్టేట్ పొల్యూషన్ బోర్డు సెక్రటరీ రవి నాయక్ ఐఎఎస్ పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.

# యాద్రాద్రి భువనగిరి వార్త

## మండల కేంద్రంలో విద్యుత్ ఘాతంతో ఎల్రకికల్ షాప్ దగ్ధం

*మోటకొండూర్ ప్రభాతవార్త:*

ప్రజలందరు దసరా వేడుకలలో ఉండగా మండల కేంద్రంలో విద్యుత్ ఘాతంతో ఇటీవల నూతనంగా ప్రారంభించిన గిరబోయిన ముల్కయ్యకు చెందిన బాలాజీ ఐరన్, హర్డ్వేర్, ఎలక్ట్రికల్ షాప్ దగ్ధమై దానితో పాటు పక్కనే ఉన్న భూమండ్ల బుచ్చేందర్, నాగిల్ల శ్రీనివాసుల ఇండ్లు కూడా కాలిపోయాయి. అప్పు సప్పు చేసి సుమారు 60 లక్షల విలువ గల ఐరన్, హర్డ్వేర్, ఎలక్ట్రికల్ సామాన్లు, 10 లక్షల విలువ గల షెడ్ మొత్తం 70 లక్షల ఆస్తి నష్టం జరిగినట్లు, ప్రజలకు అందుబాటులో ఉండాలని ఏర్పాటు చేయగా విది వక్రీకరించి ప్రమాదవశాత్తు పూర్తిగా కాలిపోవడంతో ఆ కుటుంబం రోడ్డు పాలై వారి ఆర్తనాదాలు వర్ణణాతీతం. ప్రభుత్వమే తమను ఆదుకోవాలని వారి రోదను పలువురిని కంట తడది పెట్టించింది. సమాచారం తెలుసుకున్నా ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాద పరిస్థితి తెలుసుకొన్నారు. తీవ్ర శోకసంద్రంలో ఉన్న షాప్ యజమాని గిరిబోయిన మల్కయ్య కుటుంబాన్ని ప్రక్క కుటుంబాలను పరామర్శించారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ సంఘటన జరగడం బాధాకరమన్నారు. ఇలాంటి సంఘటనలు జరగకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి వెంటనే వీరికి నష్టపరిహారం అందించాలని చరవాణి ద్వారా కోరారు. అనంతరం రెవెన్యూ సిబ్బంది పంచనామా చేసి ఆస్తి నష్టం వివరాలను నమోదు చేసుకొని ఉన్నతాధికారులు నివేదికలు పంపించారు.

### -పలువురు పరమర్శ

దసర వేడుకల రోజు గిరబోయిన మల్కయ్య నూతనంగా ప్రారంభించిన బాలాజీ ఐరన్ హర్డ్వేర్ ఎలక్ట్రికల్ షాప్ దగ్ధమైనందున ఆలేరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదార్ గౌడ్, డైరెక్టర్ తండ పాండురంగం, ఇల్లందుల మల్లేశ్ గౌడ్, మాజీ జడ్పిటీసీ కోంతం మోహన్ రెడ్డి తదితరులు పరామర్శించారు.తెలిపారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



*మద్దిరాల, అక్టోబర్ 13 ప్రభాతవార్త:*

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గొరెంట్లలో ఆ పాఠశాలలో చదివిన విద్యార్థులు 1989-90 బ్యాచ్ ఆదివారం ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గురువులను శాలువాలతో ఘనంగా సన్మానించి మెమోంటోలను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ గత స్మృతులను నెమరువేస్తూ గతంలో జరిగిన సన్నివేశాలను గుర్తుకు తెచ్చుకుంటూ స్మరించుకుంటూ ఆనందంగా గడిపారు. 35 సంవత్సరాల క్రితం చదివిన పాఠశాలలో మనమందరం కలవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్య బోధించిన గురువులతో పాటు విద్యార్థులు గుండాల లింగయ్య యాదవ్, వారాల నాగేశ్వరరావు, తోట యాదగిరి, బరపటి వెంకన్న, బత్తుల శ్రీనివాస్, హుస్సేన్, కసన్యా, పత్తిపాక శ్రీనివాస్, ఎలిమినేటి శ్రీనివాస్, కన్న వీరన్న, వర్ధిల్లి మాధవి, లక్ష్మి, నిర్మల, సురేఖ, నాగెల్లి సువాసిని, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరీషునికి వెండి కలశాలు బహూకరణ

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*



నాచారం వాస్తవ్యులైన మల్లెల నర్సింగ్‌రావు రేణుక ఆదివారం 5 వెండి కలశములు యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారి ఆలయ కార్యనిర్వహణాధికారి భాస్కరరావు ద్వారా ఆలయముకు అందజేశారు. అలాగే గోపు,రమునకు బంగార తాపడము నిమిత్తం ఎం.నవీన్ కుమార్ రూ.77,985 చెక్కు రూపేణ డోనార్ సెల్‌నకు అందజేశారు.

# డాక్టర్ సుదర్శన్ నాయుడు గుండెపోటుతో మృతి

*హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 13 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన ప్రైవేట్ వైద్యుడు డాక్టర్ సుదర్శన్ నాయుడు గుండె పోటుతో ఆదివారం మృతి చెందారు. హుజూర్‌నగర్ పట్టణంలోని లింగగిరి రోడ్డులో అభయ ఆస్పత్రి నడుపుతున్న డాక్టర్ సుదర్శన్ నాయుడు అకస్మాత్తుగా గుండె పోటు రావడంతో సిబ్బంది, బంధువుల ఆయనను అంబులెన్స్ ద్వారా కోదాడకు తరలించగా అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. ఆయనకు భార్య రమాదేవి, కుమారుడు, కుమార్తె ఉన్నారు. భార్య హుజూర్ నగర్ కోర్టులో లాయర్‌గా ప్రాక్టీస్ చేస్తున్నారు. డాక్టర్ సుదర్శన్ నాయుడు 15 సంవత్సరాల నుండి హుజూర్‌నగర్‌లో ఎం.డి. డాక్టర్‌గా ఎంతో మందికి వైద్య సేవ లు అందించారు. ఆయన మృతి పట్ల పలువురు వైద్యులు, స్థానికులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసి ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.



# గంజాయి రహిత సమాజానికి కృషి చేయాలి

*తుర్కపల్లి ప్రభాతవార్త:*



గంజాయి రహిత సమాజానికి కృషి చేయాలని యాదగిరిగుట్ట సీఐ కొండలరావు అన్నారు. ఆదివారం తుర్కపల్లి మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో యువకులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలో గంజాయి డ్రగ్స్ వ్యవహారాలు యువత వాటికి దూరంగా ఉండాలని అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులు అన్ని విధాలుగా అందుబాటులో ఉండి సహాయ సహకారాలు అందజేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై తక్యుద్దీన్, పోలీసులు పాల్గొన్నారు.

## దుర్గామాతను దర్శించుకున్న బుసిరెడ్డి

*పెద్దవూర, అక్టోబర్ 13 ప్రభాతవార్త:*



మండల కేంద్రంలో పెద్దవూర భవాని యూత్ ఆహ్వానం మేరకు శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీ దుర్గామాతను బుసిరెడ్డి ఫౌండేషన్ చైర మన్ బుసిరెడి పాండ ుురంగారెడ్డి ద ర్శించ ుకున్నారు. శ్రీ దుర్గాదేవి శరన న్నవరాత్రి ఉత్సవాల స ందర్భంగా దుర్గామాతను దరి ్శంచుకొని ప్రత్యేక పూజలు నిర్వ హించారు. పూజలు విచ్చేసిన సందర్భంగా బుసిరెడ్డి పాండురంగారెడ్డిని భవాని యూత్ కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ నడ్డి లింగయ్య యాదవ్, భవాని యూత్ గ్రామ యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా విజయదుర్గ ఉత్సవమూర్తి ఊరేగింపు

**- కాంతులు వెదజల్లిన బాణసంచా**
**- జనసంద్రమైన ఊరేగింపు**

*నేరేడుచర్ల అక్టోబర్ 13 ప్రభాతవార్త*

విజయవాడలోని కనకదుర్గ ఆలయంలో పోలి ఉండే విధంగా తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ జరపని విధంగా నేరేడుచర్లలో శ్రీవిజయదుర్గ ఆలయంలో నిర్వహించినదేవి శరన్నవరాత్రి మహోత్సవాల ముగింపు సందర్భంగా ఆదివారం అమ్మవారి ఊరేగింపును అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్థానిక శ్రీవిజయదుర్గ ఆలయంలో ఈనెల 3 నుండి 12వ తేది వరకు అమ్మవారిని ప్రతినిత్యం రోజుకు ఒక అలంకరణ చేసి శ్రీచండీ సప్తపతి పారాయణంతోపాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలునిర్వహించి, శనివారం పూర్ణాహుతి, ఆదివారం ఒడి బియ్యం పోసి అనంతరం రంగు రంగుల విద్యుత్ దీపాలతో, పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై అమ్మవారి ఉత్సవమూర్తిని ఏర్పాటు చేసి కోలాటాలతో, కేరళ డ్రమ్ములతో, వివిధ వేషధారణలతో ఆలయ కమిటి సభ్యులు, ప్రజా ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, స్థానిక వ్యాపారవేత్తలు, పుర ప్రముఖులతో ప్రధాన వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. స్థానిక ప్రధాన కూడలి వద్ద ప్రత్యేక బాణసంచా నాగసర్పం, మల్లె పందిరి,



జపాన్-2, ఈతచెట్టు, స్విచ్ గుడ్లు, స్విచ్ లైట్లు, ఆకాశ దీపాలు, డైమండ్ రింగ్, కాకర చెట్టు, వేల్పు స్థంభము తదితర బాణ సంచా ప్రదర్శన చేయడంతో ఆకాశంలో కాంతులు వెదజల్లాయి. వివిధ రకాల బాణసంచా మిరుమిట్లు గొల్పే విధంగా కాల్చడంతో స్థానిక ప్రజలతోపాటు పరిసర ప్రాంత మండలాలు, గ్రామాల ప్రజలు ఊరేగింపును బాణసంచాను తిలకించడానికి రావడంతో రహదారులు, ప్రధాన కూడలి జనస ంద్రంతో నిండిపోయింది. భక్తులకు కావలసిన ఏరా ్పట్లను ఆలయ కమిటి పర్యవేక్షించగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ రవీందర్ ఆధ్వర ్యంలో గట్టి బందోబస్తు నిర్వహించారు.

# మిగిసిన దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు

**- దేవాలయాల్లో శమీ పూజలు**

*హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 13 ప్రభాతవార్త*

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా హుజూర్‌నగర్ పట్టణంలోని శ్రీస్వయంభు కనకదుర్గ దేవి ఆలయంలో శనివారం అమ్మవారిని శ్రీరాజరాజేశ్వరిదేవిగా అలంకరించి భక్తులకు దర్శనం కలిగించారు. అమ్మవారికి పంచామృతాలతో అభిషేకాలు, సుప్రభాతసేవ, లలితా సహస్రనామ కుంకుమపూజలు, సామూహిక అక్షరాభ్యా సాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుండే భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. శ్రీఅన్నమయ్య భజన మండలి ఆధ్వర్య ంలో ఆలయంలో ఆలపించిన భజన కీర్తనలు భక్తులను అలరించాయి. ఈ కార్యక్రమంలో వేద పండితులు నరగిరినాధుని రంగభట్టరాచార్యులు, కల్వకొలను పురు షోత్తమశర్మ, ఫల్గుణశర్మ, కనకదుర్గ సేవా సమాజం సభ్యులు, భక్తులు పాలొ ్గన్నారు. దసరా పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలుశనివారంతో ముగిశాయి. పట్టణంలోని శ్రీవేణుగోపాల సీతారామచంద్రస్వామి, కనకదుర్గ, సాయిబాబా దేవాలయాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శమీ పూజల్లో భక్తులు, పట్టణ ప్రముఖులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్య క్రమంలో ఈవో గుజ్జుల కొండారెడ్డి,



అర్చకులు నరగిరినాధుని రాఘవాచార్యులు, నరసింహాచార్యులు, మురళీచార్యులు, ముడుంబై రామకృష్ణమాచార్యులు, జగన్నాధాచార్యులు, కల్వకొలను రామనాథ ప్రసాద్, గజ్జి ప్రభాకర్, తన్నీరు మల్లికార్జున్‌రావు, త్రిపురమల్ల అంజయ్య, ఒరుగంటి నాగేశ్వరరావు, బాచిమంచి కొండయ్య, గుండా ఫణికుమారి, రాంరెడ్డి, చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, పోలిశెట్టి వెంకటేశ్వర్లు, భక్తులు పాల్గొన్నారు.

## పండుగ వేళ పూర్వ విద్యార్థుల ఆటలు

*హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 13 ప్రభాతవార్త*

దసరా పండుగ పురస్కరించుకొని హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన 1987-88 10వ తరగతి పూర్వ విద్యార్థులు కలసి మండలంలోని లింగగిరి గ్రామంలోని శ్రీవాసవిమాత రైస్ మిల్‌లోని ఇండోర్ స్టేడియంలో క్రికెట్ మ్యాచ్ పోటీలు సరదాగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఆత్మీయంగా ఒకరినొకరు పలకరించుకొని ఆనందంగా గడిపారు. అనంతరం పిఈటిలు మైసయ్య, దేవిశెట్టి రవిల పర్యవేక్షణలో కెప్టెన్లుగా పెండ్యాల నాగరాజు, కుక్కడపు కోటేశ్వరరావులు టీంలుగా రెండు జట్లు ఏర్పడి ఉత్సాహంగా క్రికెట్ పోటీలో పాల్గొన్నారు. ఈ పోటీల విజేతలకు శ్రీవాసవిమాత రైస్ మిల్ పార్టనర్ బోనాల శ్రీనివాసరావు చేతుల మీదుగా బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార ్యక్రమంలో పూర్వ విద్యార్థి బోడుప్పల్ మున్సిపల్ కమీషనర్ నాగేంద్రబాబు, విజయ్‌కుమార్, ఆనంద్‌కుమార్, రూపేష్‌కుమార్, రమేష్, రవీంద్ర, ధూళిపాల శ్రీనివాస్, జానీపాషా, కనకాంబర్, ఎల్లావుల సైదులు, వెంకట్రావు, విజయశంకర్, పెంటయ్య , శ్రీనివాస్, సాయిబాబా, సత్యనారాయణ, శ్రీకృష్ణ, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## పనివేళలో ఆస్పత్రి బంద్

*తిరుమలగిరి 13 ప్రభాతవార్త*




మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి పేద ప్రజల చికిత్స కోసం ఏర్పాటు చేశారు. కానీ ఇక్కడ ఎప్పుడు చూసిన ఆస్పత్రికి తాళం వేసి కనపడతుంది. కనీసం సమయపాలన కూడా పాటించరు. ఈ ఆస్పత్రిలో 24 గంటల వైద్యం చేయాలని నిబంధనలు ఉన్నప్పటికి గతంలో జిల్లా కలెక్టర్ తనిఖీ చేసి ఆసుపత్రిని తీసి వైద్య ప్రజలకు వైద్యం చేయాలని సూచన చేశారు. స్టాఫ్ తక్కువగా ఉన్న ఏర్పాటు చేస్తానని ఆయన చెప్పారు. కానీ తిరుమలగిరిలో ఆసుపత్రి ఎప్పుడు కూడా మూసే ఉంటుందని పలువురు ప్రజలు ఆరోపిస్తున్నరు. ఆదివారం 1.40కి ఆసుపత్రిలో ఎవరు ఆసుపత్రికి తాళం వేసి రోగులకు దర్శనమిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు వైద్యం చేయాలని ఉద్దేశంతో ఆస్పత్రిని 24 గంటలు తీసి ఉంచాలని నిబంధనలు ఉన్న ఇక్కడ మాత్రం అవి తుంగలో తొక్కి విధులు నిర్వహిస్తున్నారని ప్రజలు అంటున్నారు. డిఎంహెచ్ఓ ఫోన్ చేయగా ఫోన్ లిఫ్టు చేయలేదు. డాక్టర్ మల్లెల వందన వివరణ కోరగా ఆస్పత్రి తీసే ఉంటుంది. స్టాఫ్ లేనందున ఇబ్బందులు ఏర్పడుతున్నాయని సమాధానం చెప్పారు.

# హుజూర్ నగర్ వార్త

## వైభవంగా జమ్మి పూజ

**- శ్రీవెంకటేశ్వరుని రధోత్సవం**

*మేళ్లచెరువు అక్టోబర్ 13 ప్రభాతవార్త*



మండలకేంద్రమైన మేళ్లచెరువులో తరతరాలుగా అనాదిగా వస్తున్న ఆచారం ప్రకారం జమ్మి పూజలు మూడు రోజులపాటు నిర్వహిస్తారు. గ్రామ ఆచారం ప్రకారంశని, ఆదివారాల్లో శ్రీవెంకటేశ్వరుని సన్నిధిన, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో జమ్మి పూజ కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. మేళతాళములతో, భజన కోలాటములతో శ్రీవెంకటేశ్వరుని రధోత్స వం, గ్రామోత్స వం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమాల్లో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, శివ విష్ణువర్ధనశర్మ, ధనుంజయశర్మ, భానుకిరణ్‌శర్మ, రంగభట్టరాచార్యులు, ప్రసాదాచారు ్యలు, మోహనకృష్ణమాచార్యులు, గ్రామ ప్రజలంతా పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీదుర్గాదేవి అమ్మవారి ఊరేగింపు ఉత్సవములు

*మేళ్లచెరువు అక్టోబర్ 13 ప్రభాతవార్త*



మండల కేంద్రమైన మేళ్లచెరువులో, శ్రీనగర్ కాలనీలో, సువర్ణ కాలనీలో, ప్రియా నగర్ కాలనీలో, వెంకటరామాపురం, వేపలమాధారం, రేవూరు, రామాపురం, క ందిబండ, వెల్లటూరు గ్రామాల్లో ఆదివారం శ్రీదుర్గాదేవి అమ్మవారి ఊరేగింపు మహోత్సవ కార్యక్రమాలు మేళతాళములతో , భజన కోలాటములతో అత్యంత ఘనం గా జరిగాయి. దుర్గాదేవి అమ్మవారి నవరాత్రుల ముగింపు కార్యక్రమాలు, కృష్ణానదిలో అమ్మవారి నిమజ్జన కార్యక్రమాలు శాస్త్రోక్తంగా, భక్తి శ్రద్ధలతో నిర్వహించా రు. ఈ కార్యక్రమాల్లో జూపల్లి భార్గవి, శ్రీనివాసరావు, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసా దాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, జోష్యుల శ్రీరామచ ంద్రవ ూర్తి, బొ్ర రాజగోపాలం, స్వర్ణ యాజి వెంకటనారాయణ, వామ దేవ శివాచార్యతోపాటు భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## బొమ్మగాని శ్రీనివాస్ మృతికి సంతాపం

*హుజూర్‌నగర్‌రూరల్ అక్టోబర్ 13 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ మండలం లక్కవరం గ్రామానికి చెందిన రేషన్ డీలర్ బొమ్మగాని వరలక్ష్మి భర్త శ్రీనివాస్ శనివారం అకాల మరణం చెందారు. హుజూర్‌నగర్ మండలం రేషన్ డీలర్ల సంఘం నాయకులు ఆదివారం శ్రీనివాస్ మృతికి నివాళులర్పిస్తు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ మండల అధ్యక్షులు ఇట్టిమల్ల సువార్త, మధు, కార్యదర్శి రాగం లింగయ్య, మండల డీలర్లు సిహెచ్.విజయ, ఎల్.విజయకుమారి, నాగేశ్వరరావు, కె.చంద్ర , సంధ్య, ఆజ్మతుల్లా, సుబ్బరాజు, యాదగిరి, ధనమూర్తి, పాషా, నాగేంద్రబాబు, లింగారెడ్డి, అచి ్చరెడ్డి, నాగేశ్వరరావు, కమలహాసన్ తదితరులు పాల్గొన్నారు.

# దుర్గామాత చీర వేలం పాటలో అమ్మవారి చీరను దక్కించుకున్న ముస్లింలు

**మత మౌఢ్యతకు పాతర**

**మత సామరస్యం చాటినందున పలువురి ప్రశంస**

*తుంగతుర్తి 13 ప్రభాతవార్త*



దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం మండల పరిధిలోని అన్నారం గ్రామంలో నిర్వహించిన దుర్గమ్మ తల్లి చీర వేలం పాటలో ముస్లిం సోదరులు ఎం.డి.సిద్దిక్ భాష, ఆజం అలీ పాల్గొని చీరను 4100 రూపాయలకు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వేలం పాటలో చాలా మంది పోటీపడి వేలం హోరాహోరిగా సాగింది. చివరకు గ్రామానికి చెందిన ముస్లింలు వేలం పాటలో పాల్గొని అమ్మవారి చీరను దక్కించుకున్నారు. ఈ సంఘటన కులమత సామరస్యతకు ప్రత్యేకంగా నిలవడంతో పలువురి ప్రశంసలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు ఎం.డి.సిద్దిక్ భాష మాట్లాడుతూ భగవంతుడు సర్వాంతర్యామి అని అన్నారు. దుర్గమాత కృప దేశ ప్రజల అందరిపై ఎల్లప్పుడు ఉండాలని కులమతాలకు అతీతంగా హిందు ముస్లిం సోదరులు కలిసిమెలిసి ఉండాలని తాను ఆశిస్తున్నట్లు తెలిపారు. గతంలో పల్లెలో కులమతాలకతీతంగా ఒకరి పండుగలో ఒకరిని పిలుచుకుంటూ కలతలు లేని ప్రశాంత ఆరోగ్యకర జీవనాన్ని కొసాగిస్తూ ఉండేవారు అలానే ఉంటూ మానవత్వాన్ని చాటుకుంటూ ఉండాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ నిర్వాహకులు డాక్టర్ కుంచాల శ్రీనివాస్‌రెడ్డి, సిపిఎం నాయకులు బుర్ర శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు దొంగరి గోవర్ధన్, అసనాబాద సత్యనారాయణ, పోతరాజు, రేగటి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# నాగార్జునసాగర్‌లో ఘనంగా భారత జాతీయ మానవ హక్కుల కమిషన్ ఏర్పాటు దినం

*నాగార్జునసాగర్ 13 ప్రభాతవార్త*




నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీ పోలీస్ స్టేషన్‌లో సమాచార హక్కు మానవ హక్కు లా సమితి ఆధ్వర్యంలో భారత జాతీయ మానవ హక్కుల ఏర్పాటు దినం సమాచార హక్కు చట్టం అమల్లోకి వచ్చిన దినాన్ని పురస్కరించుకోని కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. నాగార్జునసాగర్ సర్కిల్ ఇన్స్‌ఫెక్టర్ బీసన్న, ఎస్ఐ సంపత్‌గౌడ్‌లతో కలిసి సమాచార హక్కు, మానవ హక్కు, లా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కన్నెకంటి క్రాంతికుమార్ కేక్ కటింగ్ చేశారు. అనంతరం స్థానిక యూత్ హాస్టల్‌లో సమాచార హక్కు-మానవ హక్కుల-లా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో కన్నెకంటి క్రాంతికుమార్ మాట్లాడుతూ భారత జాతీయ మానవ హక్కుల కమిషన్ 1993లో భారత పార్లమెంట్, మానవ హక్కుల పరిరక్షణ చట్టం ప్రకారం అక్టోబర్ 12న ఏర్పడిందని అన్నారు. రాజ్యాంగబద్దంగా చట్టబద్దంగా ప్రజలకు కల్పించిన హక్కుల రక్షణ బాధ్యత ధ్యేయంగా ఈ చట్టం పనిచేస్తుందని తెలిపారు. దేశంలోని ఏ వ్యక్తి అయినా స్వేచ్ఛగా బతికే హక్కు ఉందని అతని హక్కులకు భంగం కలిగించిన అన్యాయంగా ఎన్‌కౌంటర్ల పేరిట చంపిన ప్రశ్నించేందుకు రాజ్యాంగం జాతీయ మానవ హక్కుల కమిషన్‌ను ఏర్పాటు చేసిందని ఆయన అన్నారు. తప్పు చేసిన ఏ వ్యక్తినైనా చట్టపరంగా శిక్షించాలి కానీ చట్టాన్ని చేతుల్లోకి తీసుకోని ఏ విధమైన చర్యలకు పాల్పడరాదని అలాంటి పరిస్థితులు తలెత్తినప్పుడు మానవ హక్కుల కమిషన్ సుమోటోగా స్వీకరించి విచారిస్తుందని తెలిపారు. సమితి రాష్ట్ర కోశాధికారి జి.శివశంకరచారి మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం బిల్లు కోసం మే 2005లో జాతీయ సలహా మండలి (ఎన్‌ఎసి) ఆమోదించబడి అక్టోబర్ 12న పూర్తిగా అమల్లోకి వచ్చిందని తెలిపారు. సమాచార హక్కు చట్టంలో మొత్తం 6 అధ్యాయాలు 31 సెక్షన్లు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు, మానవ హక్కుల సమితి కార్యదర్శి నజీర్, దాసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, శత్రువు నాయక్, రాందాస్, భద్రయ్య, విజయ్, బాలకాశి, శ్రీనివాస్, శీను తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దసరా వేడుకలు

*తిరుమలగిరి 13 ప్రభాతవార్త*



నియోజకవర్గంలోని మండలాల్లో వివిధ గ్రామాల్లో శనివారం నాడు దసరా వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేద బ్రహ్మణుల చేత మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ శాగంటి అనసూయ రాములు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ చౌరస్తా దుర్గామాత మండపం వద్ద కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ పెద్దలు యువకులు రాజకీయ పార్టీల నాయకులు జమ్మి చెట్టుకు ప్రత్యే పూజలు చేసి చెట్టు వద్ద శమి శమయతే పాపం

శమీ శత్రు వినాశిన్కి అర్జునస్య ధనుర్ధారి

రామస్య ప్రియదర్శిని చెడు మీద మంచి దుష్టశక్తుల మీద దైవశక్తి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే పండుగ ఈ దసరా అని పలువురు అన్నారు. విజయదశమి ఈ పండుగను అత్యంత భక్తిశ్రద్దలతో ఆనందంగా జరుపుకోవడం మీరు వెళ్లే ప్రతి మార్గంలో మీరు చేసే ప్రతి పనిలో ఆ నవదుర్గల ఆశీర్వాదం మీపై ఎల్లవేళలా ఉండాలని పలువురు అన్నారు. మండలంలోని వివిధ గ్రామాలలో గ్రామపంచాయతీలు జమ్మి చెట్ల వద్ద గ్రామస్తులు జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలు చేసి దసరాను ఘనంగా నిర్వహించారు. జమ్మి పూజ అనంతరం జమ్మి ఆకులు తీసుకోని ఒకరికొకరు జమ్మి ఆకులు పెట్టుకుంటూ దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం అన్ని శుభాలు కలగాలని కోరుకోని ఈ దసరా సందర్భంగా దసరా శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. గ్రామాలలో దసరా వద్ద చిన్ననాటి స్నేహితులు ఆత్మ మిత్రులు బంధువులు బకరికొకరు జమ్మి ఆకు పెట్టుకోని దసరా శుభాకాంక్షలు తెలుసుకున్నారు. దసరా వద్ద ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు వారు ప్రత్యేకంగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ శాగంటి అనసూయ రాములు, వై.నరేష్, అశోక్‌రెడ్డి, రాపాక సోమేష్, సంకరి జనార్ధన్, తునికిపాటి రాంబాబు, చేను శ్రీను, కందుకూరి లక్ష్మయ్య, కందుకూరి అంబేద్కర్, జమ్మిలాల్, పేరాల వీరేష్, పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# సంప్రదాయసిద్దంగా శమీ పూజ

*నేరేడుచర్ల అక్టోబర్ 13 ప్రభాతవార్త*

విజయదశమి పండగను నేరేడుచర్ల మున్సిపాల్టీ, మండలంలో అత్యంత భక్తి శ్రద్దలతో సంప్రదాయసిద్దంగా ఉత్సాహంగా జరుపుకున్నారు. మొదట స్థానిక మున్సిపాల్టీ కార్యాలయం నుండి ప్రజా ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రముఖ వ్యాపార వేత్తలు, పుర ప్రముఖులు బాణసంచాతో, బ్యాండ్ మేళంతో ఊరేగింపుగా శ్రీవిజయదుర్గ ఆలయానికి చేరుకొని ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన జమ్మిచెట్టువద్దకు చేరుకోగా ఆలయ పూజారి మొలుగు శ్రీనివాసచార్యులు శమీపూజ చేయగా శమీశమే యతె పాపం శమే శత్రు వినాశనం అనే శ్లోకంతో కూడిన కరపత్రాన్ని జమ్మి చెట్టుకు సమర్పించారు. స్థానికులు, బంధువులు, మిత్రులు విజయదశమి పండుగ వచ్చిన అతిథులు జమ్మి పూజలో పాల్గొని ఆలయాలను దర్శించుకోవడంతో ఆలయాలన్నీ భక్తులతో పోటెత్తాయి. ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, వైస్ చైర్మన్ అలక సరిత సైదిరెడ్డి, ఎస్ఐ రవీందర్, ఆలయ కమిటి చైర్మన్‌లు కొణతం ఆదిరెడ్డి, రాచకొండ రామకోటేశ్వరరావు, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ తాళ్ల సురేష్‌రెడ్డి, కౌన్సిలర్ రణపంగు నాగయ్య, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ నాగండ్ల శ్రీధర్, మాజీ సర్పంచ్‌లు కొణతం సత్యనారాయణరెడ్డి, ఆకారపు వెంకటేశ్వర్లు, మండల, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రాచకొండ రామ్మోహన్, పాల్వాయి రమేష్, సోమప్ప ఆలయ కమిటి మాజీ చైర్మన్ రాచకొండ శ్రీనివాసరావు, సిపిఎం జిల్లా కమిటి సభ్యుడు పారేపల్లి శేఖర్‌రావు, సిపిఐ జిల్లా కమిటి సభ్యుడు ధూళిపాల ధనుంజయనాయుడు, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాల వెంకటేశ్వర్లు, మాజీ గ్రంధాలయ అభివృద్ధి కమిటి చైర్మన్ కె.సూరిబాబు, స్థానిక ప్రముఖులు పులిజాల వెంకటరమణారావు, కొణతం సీతారాంరెడ్డి, కట్ట గణేష్‌రెడ్డి, వీరయ్య, రాములు, వెంకన్న, వెంకటరెడ్డి, కృష్ణారెడ్డి, జి.సైదిరెడ్డి, కె.సైదిరెడ్డి, గండా సత్యనారాయణ, సైదయ్య, సత్యనారాయణరెడ్డి, గోపాల్‌రెడ్డి, వెంకటరమణారెడ్డి, లచ్చిరెడ్డి, సైదులు, ప్రభాకర్‌రెడ్డి, జంగారావు, శ్రీనివాసరావు, అంజయ్య, శ్రీను, మల్లేశం , వేణుగోపాల్‌రెడ్డిపాల్గొన్నారు.




# ఓసి కులగణన ఆర్థిక సర్వే చేసి ప్రభుత్వ ఫలాలు అందించాలి

*తుంగతుర్తి 13 ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం బిసి కులగణనతో పాటే ఓసి కులాలకు చెందిన వైశ్య రెడ్డి కమ్మ వెలమ బ్రహ్మణ కులాలకు చెందిన వారిని కూడా కులగణన చేయాలని ఆర్యవైశ్య జిల్లా పొలిటికల్ చైర్మెన్ తాటికొండ సీతయ్య అన్నారు. ఆదివారం తుంగతుర్తిలో విలేకర్లతో మాట్లాడుతూ ఓసి వర్గాలలో కూడా చాలా మంది నిరుపేదలు ఉన్నారని వారిని గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం వారికి ఆర్థిక ఫలాలు అందించాలని అన్నారు. ఓసిలలో కూడా నిరుపేదలు ఉన్నారని వృత్తిపరంగా రాణించలేక వేరే ఉపాధి అవకాశాలు దొరకక ఎంతోమంది వెనకబాటుకు గురై ఇబ్బంది పడుతున్నారని అన్నారు. కొంతమంది ఆర్థికంగా బలపడిన వారిని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం మిగతా మధ్య తరగతి పేద కుటుంబాలకు తీవ్ర అన్యాయం చేస్తుందని ఆయన అన్నారు. బిసి కుల గణనతో పాటు ఓసి కులగణనను కూడా చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

# దడువాయిలను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని వినతి

*తిరుమలగిరి 13 ప్రభాతవార్త*



మార్కెట్‌లలో పనిచేస్తున్న దడువాయిలను 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిటీ మెంబర్ సంకేపల్లి సుధీర్‌రెడ్డికి తెలంగాణ తెలంగాణ రాష్ట్ర వేమెన్ (దడువాయి) యూనియన్ ఉపాధ్యక్షులు గంజి సోమలింగం వినతిపత్రం అందజేశారు. మార్కెట్ రాష్ట్ర వేమెన్ సమస్యలను వివరించారు. మాకు రావాల్సిన పీస్ వర్క్ ఆదాయంను ప్రభుత్వమే వసూలు చేసుకుంటుందని మాకు నెలవారీగా చెల్లించాలని కోరారు. సుధీర్‌రెడ్డి ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు.

# గుండెపోటుతో పోలీస్ కానిస్టేబుల్ మృతి

*నాగారం 13 ప్రభాతవార్త*



గుండెపోటుతో పోలీస్ కానిస్టేబల్ మృతి చెందిన సం ఘటన ఆదివారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే మండల పరిధి లోని పసునూరు గ్రామానికి చెందిన చిత్తలూరి హరీష్(40) ఉద్యోగ రీత్యా హైదరాబాద్‌లోని అబ్దుల పూర్‌పేట్‌లోని పోలీస్ స్టేషన్‌లో కానిస్టే బుల్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. దసరా పండుగ భార్య పిల్లలతో కలిసి స్వగ్రామానికి వచ్చాడు. పండగ రోజు కుటుంబ సభ్యులతో మిత్రులతో కలిసి సంతోషంగా గడిపారు. ఆదివారం ఉదయం ఆకస్మాత్తుగా గుండె దగ్గర నొప్పి వస్తుందని చెప్పాడు. మిత్రుడు జానకిరాములు తుంగతుర్తి వెళ్లే సమయంలోనే మార్గ మధ్యలోనే చనిపోయాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. దీంతో పసునూరు గ్రామంలో కుటుంబంలో విషాధఛాయలు అలుముకున్నాయి.

## దుర్గామాతకు ప్రత్యేక పూజలు

నర్సంపేట, అక్టోబర్ 13, ప్రభాతవార్త



పట్టణంలోని పదో వార్డులోని పోచమ్మ ఆలయంలో దుర్గామాత అమ్మవారి ప్రజా కార్యక్రమం శ్రీ రాజరాజేశ్వరి అవతారంలో ఘనంగా పూజలు నిర్వహించారు. తదనంతరం పోచమ్మ ఆలయంలోని జమ్మిచెట్టునందు శమీ శమయితే పాపం శమీ శత్రు వినాశనం అర్జునస్య ధనుర్దారి రామస్య ప్రియదర్శిని పూజా కార్యక్రమం పోచమ్మ తల్లి మహిళా ఉత్సవ కమిటీ వేద పండితులు నిశాంత్ శర్మ అయ్యగారిచే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ నాగిశెట్టి పద్మప్రసాద్ మాట్లాడుతూ నర్సంపేట పట్టణం నియోజకవర్గం వార్డులోని ప్రజలందరు సకల జనులు సౌభాగనయంగా అష్టశ్వరానయలతో విద్యాబుద్ధితో ఉద్యోగ సమృద్ధి పాడిపంటలతో సకల జనులు ఆనందంగా సుఖసంతోషాలతో ఉండాలని పోచమ్మ ఆశిస్సులు దుర్గమాత ఆశిస్సులు అందరికి ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డులోని అమ్మవారి భక్తులు నాగిశెట్టి ప్రణీత, ప్రవీణ్, రావిళ్ల పద్మజా, తాళ్లపల్లి కళ్యాణి, సతీష్, మామిడాల యాదమ్మ, బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

## మాదిగలపై కుల వివక్షత చూపడం అమానుషం

చెన్నారావుపేట, అక్టోబర్ 13, ప్రభాతవార్త



అభివృద్ధి చెందుతున్న నేటి రోజుల్లో ఇంకా గ్రామీణ ప్రాంతాల్లో మాదిగ కులస్తులపై కుల వివక్షత చేయడం అమానుషమని ఎంఎస్పి జాతీయ నాయకుడు మందకుమార్‌మాదిగ, జిల్లా అధ్యక్షుడు కళ్లెపెల్లి ప్రణయ్‌దీప్ మాదిగలు అన్నారు. కుల వివక్షతను నిరసిస్తూ మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో ఎంఆర్‌పిఎస్ జిల్లా అధనయక్షుడు కట్ల రాజశేఖర్ మాదిగ ఆధ్వర్యంలో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని కొంత మంది అగ్రవర్ణ కులస్తులు ఎస్సీ కాలనీలో చొరబడి దౌర్జన్యం చేశారన్నారు. మహిళలు యువకులను కులం పేరుతో కించ పరిచారన్నారు. గత కొద్ది రోజుల నుండి గ్రామంలో రెడ్డి కులస్తుల ఆగడాలు అధికం అవుతున్నాయన్నారు. దీనిపై పోలీసు యంత్రంగం తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. ఇందుకు బాధ్యులైన వారిపై అట్రాసిటి కేసు నమోదు చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎంఆర్‌పిఎస్ జిల్లా నాయకులు చిన్నపల్లి రవిమాదిగ, చిలపాక యాకన్న, చిలపాక మొగిళి, వీరేశం, బాబు, చేరాలు, కొమ్మాలు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## జాగృతి విద్యానికేతన్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

చెన్నారావుపేట, అక్టోబర్ 13, ప్రభాతవార్త

చెన్నారావుపేటలోని జాగృతి విద్యానికేతన్ పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. పాఠశాలలో చదివిన 2006-2007 పదో తరగతి పూర్వ విద్యార్థులు ఒకే వేదికపై కలుసుకున్నారు. వారంతా ఒకరినొకరు అప్యాయంగా పలకరించుకొని పాఠశాలలో చదివిన నాటి రోజులను గుర్తు చేసుకున్నారు. అనంతరం నాడు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఈగ సత్యనారాయణ, ఉపాధ్యాయులు విజయ్‌కుమార్, హరిప్రసాద్, సంతోష్, శివరాజు, విజయ్, రమేష్, పూర్వ విద్యార్థులు, క్రాంతి, తరుణ్, చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.



## ముత్తూట్ మిని ఫైనాన్స్ వారి ఆధ్వర్యంలో బహుమతులు

చెన్నారావుపేట, అక్టోబర్ 13, ప్రభాతవార్త



మండలంలోని ముగ్ధుంపురం గ్రామంలో నర్సంపేట ముత్తూట్ మినీ ఫైనాన్స్ బ్రాంచి వారి ఆధ్వర్యంలో బహుమతులు పంపిణి చేపట్టారు. ఈ మేరకు సద్దుల బతుకమ్మ, దుర్గామాత వేడుకలను పురస్కరించుకొని దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక మహిళలకు బ్రాంచి ఇంచార్జి బైరగోని రాజ్‌కుమార్ చేతుల మీదుగా వారికి బహుమతులు అందించారు. కాగా రాష్ట్ర బాధ్యుడు మదన్మోహన్, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ నాగరాజు, జోనల్ మేనేజర్ సంతోష్, రీజినల్ మేనేజర్ యుగేందర్, నర్సంపేట బ్రాంచి మేనేజర్ మురళీలు ఇందుకు పూర్తి సహకారం అందించారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి చీకటి స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా దసరా పర్వదిన వేడుకలు

చెన్నారావుపేట, అక్టోబర్ 13, ప్రభాతవార్త



దసరా పర్వదిన వేడుకలు మండలంలో శనివారం సాయంత్రం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలను పురస్కరించుకొని ఆయా గ్రామాల్లో గ్రామ దేవతల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆచార, సాంప్రదాయల బద్ధంగా ఆయా కుల పెద్దల ఆధ్వర్యంలో బొడ్రాయి వద్ద పూజలు నిర్వహించారు. అలాగే వర్తక వ్యాపారస్తులతో పాటు రైతులు తమ యొక్క పనిముట్లను శుద్ధి చేసి పూజలు నిర్వహించారు. చెడుపై జరిగిన మంచికి ఇదే సూచికగా ఈ వేడుకలు ఎలాంటి ఆటంకాలు లేకుండా ముగిశాయి. కాగా ఆయా గ్రామాల్లో జమ్మిపూజ నిర్వహించారు. ఎలాంటి ఘటనలు జరగకుండా పోలీసులు తగిన బందోబస్తు ఏర్పాటు చేశారు. అలాగే చెన్నారావుపేట పోలీస్టేషన్‌లో ఎస్ఐ రాజేష్‌రెడ్డి ఆధ్వర్యంలో సిబ్బంది ఆయుద పూజ నిర్వహించారు.

## పూలే విగ్రహాన్ని ధ్వంసం చేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలి

నల్లబెల్లి, అక్టోబర్ 13, ప్రభాతవార్త

వరంగల్ జిల్లా కేంద్రంలోని దేశాయిపేట ప్రాంతంలో ఉన్నటువంటి మహాత్మజ్యోతిరావుపూలే విగ్రహాన్ని కూల్చిన నిందితులను కఠినంగా శిక్షించి వారిపై చర్యలు తీసుకోవాలని దళిత సంఘాల నాయకులు ఆదివారం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో గల అంబేద్కర్ విగ్రహం ముందు ఆదివారం వారు నిరసన తెలిపారు. అనంతరం ఏబిఎస్ఎఫ్ జిల్లా కారనయదర్శి బొట్ల నరేష్ మాట్లాడుతూ సమాజ హితం కోసం సమానత్వం కోసం పాటుపడి అంటరాని తనం అస్పృశ్యత నివారణ కోసం కృషి చేసిన మహనీయులను నిత్యం స్మరించుకోవాల్సింది పోయి మహనీయుల విగ్రహాలను ధ్వంసం చేయడం అటవిక చర్య అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. విగ్రహం ధ్వంసం చేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించి మరోమారు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బొట్ల ప్రతాప్, రవి, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



## అమ్మవారి శోభాయాత్ర

మునగాల ప్రభాతవార్త:



మునగాల మండల కేంద్రంలో పలు గ్రామాల్లో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తొమ్మిది రోజులపాటు అంగరంగ వైభవంగా పూజల అందుకున్న కనకదుర్గ అమ్మవారికి శనివారం శోభయాత్ర కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ట్రాక్టర్లపై గ్రామ పురవీధుల గుండా అమ్మవారిని ఊరేగింపుగా తరలిస్తూ డప్పు వాయిద్యాలు కోలాటాల మధ్య సందడి వాతావరణాలు మహిళల అధిక సంఖ్యలో హాజరై పూజలు నిర్వహించారు. పూజలో వివిధ అలంకరణతో ఏర్పాటు చేసిన చీరలను వేలంపాట కార్యక్రమం చేపట్టారు. తదుపరి తీర్థప్రసాదాలు పంచిపెట్టారు. అనంతరం గ్రామంలోని ఊర చెరువు, సాగర్ ఎడమ కాలువ వద్ద నిమజ్జన కార్యక్రమం చేపట్టారు.



## ఖానాపురం యాదవ సంఘం అధ్యక్షుడిగా రాజుయాదవ్ ఎన్నిక

ఖానాపురం, అక్టోబర్ 13, ప్రభాతవార్త



గ్రామ యాదవ సంఘం నూతన అధ్యక్షులుగా తోటకూరి రాజు యాదవ్‌ను ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులు భూషబోయిన శ్రావణ్, కోశాధికారి ఎల్లబోయిన అశోక్, ప్రచార కార్యదర్శి జటంగి నాగరాజుయాదవ్, కమిటీ సభ్యులుగా జుర్రు యాకయ్య, జటంగి రాజ్‌కుమార్, రాజబోయిన రవి, జటంగి చిన్నకుమార్, వీరబోయిన ముత్యాలులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు రాజుయాదవ్ మాట్లాడుతూ యాదవ సంఘం అభివృద్ధికి యాదవ కులస్తులకకు వ్యక్తిగత రుణాల కోసం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం కులస్తులు, సాంబయ్య, రాజబోయిన. నర్సయ్య, తోటకూరి కుమారస్వామి, చిన్నాల రాజు, రాజబోయిన రాజు, రాకేష్, సాగర్, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

## మిత్రుని కుటుంబానికి చేయూత



చెన్నారావుపేట, అక్టోబర్ 13, ప్రభాతవార్త

మండల కేంద్రం చెన్నారావుపేటలో మిత్రుని కుటుంబానికి తోటి స్నేహితులు చేయూతనందించారు. గ్రామానికి చెందిన మండల మల్లయ్య అనే వ్యక్తి ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ మేరకు మృతుని కుమారుడు రమేష్ స్నేహితులు విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సుంకరి సంతోష్‌రెడ్డి, మొగిళి వెంకటరెడ్డి, కడారి రమేష్, పోలబోయిన పవన్, ఆయాస్, బోదాసు పూర్ణచందర్, దయానయల సదానందం, పల్లకొండ కుమారస్వామి, ఆరె రాజుఫయాస్, అరుణ్‌రాజు, కేంచ అనిల్, కుండె నరేష్, చిట్టె కుమార్, మేకల రాజశేఖర్, కొంకాల గౌతమ్, సిద్ద రమేష్, చీర రమేష్, హంస రమేష్, గుంజె అశోక్, బానోతు మోహన్, బానోతు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన దేవి నవరాత్రులు

**భక్తిశ్రద్ధలతో షమీ పూజలు**

**తమతమ ప్రాంతాలకు ప్రయాణమైన జనం**

ప్రభాతవార్త, సూర్యాపేట :

జిల్లాలో దసరా పర్వదిన వేడుకలు ఘనంగా భక్తిశ్రద్ధలతో జరుకున్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా విజయదశమి నిర్వహించారు. దేవదానవులు పాల సముద్రాన్ని మదించినప్పుడు అమృతము జనించిన శుభ ముహూర్త దినమే విజయదశమి. కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు ఒకచోట కలుసుకొని ఆనందోత్సహాలతో దసరా పర్వదిన వేడుకలను జరుపుకున్నారు. ఒకరినొకరు పలకరించుకొని దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సూర్యాపేట, కోదాడ, హుజూర్‌నగర్, తుంగతుర్తి నియోజకర్గాలలో దసరా పర్వదిన వేడుకలు అత్యంత భక్తి శ్రద్ధలతో చేపట్టారు. జమ్మిచెట్ల వద్ద శమీ పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు పూజల్లో పాల్గొన్నారు. సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్వర్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక పూజలు చేపట్టారు. ఆత్మీయ సమ్మేళనము నిర్వహించారు. గత దశాబ్ద కాలంలో సూర్యాపేట ఎంతో అభివృద్ధి సాధించిందని జగదీశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. సర్వమతాల సారాంశం మానవత్వం అన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు దేశానికి ఆదర్శమన్నారు. అన్ని మతాల ప్రధాన పండుగలకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక నిధులు కేటాయించిన విషయాన్ని గుర్తు చేశారు. సూర్యాపేట ప్రజలంతా ఐక్యతతో ముందుకు సాగాలన్నారు. దసరా సందర్భంగా కొత్త దుస్తులను ధరించి ప్రజలు షమీ పూజల్లో పాల్గొన్నారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు దసరా ప్రాధాన్యతను, షమీ పూజ ఉద్దేశాన్ని భక్తులకు వివరించారు. విజయాలను సాధించాలని కోరుకున్నారు. పేపర్లపై షమీ పూజ శ్లోకాన్ని రాసి జమ్మి చెట్టు వద్ద పెట్టి ప్రదక్షణాలు చేశారు. పసుపు కుంకుమ గంధం చల్లారు. కొబ్బరికాయలు కొట్టి పండ్లునైవేద్యంగా పెట్టారు. ఊరు, వాడ దసరా పండుగ వేడుకల్లో ఉండిపోయింది. దసరా సందర్భంగా దేవి నవరాత్రులు కూడా శనివారం ముగిశాయి. దుర్గాదేవి విగ్రహాలను ట్రాక్టర్లపై ఏర్పాటుచేసి గ్రామ వీధుల గుండా ఊరేగింపు నిర్వహించి చెరువుల్లో, కాలువల్లో నిమజ్జనం చేశారు. తొమ్మిది రోజులపాటు దేవీ నవరాత్రులు అత్యంత



ఘనంగా భక్త శ్రద్దలతో చేపట్టారు. రోజుకు ఒక అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. గ్రామాల్లో ఉత్సవ కమిటీ సభ్యులు మండపాలను ఏర్పాటు చేసి అత్యంత ఘనంగా వేడుకలను చేపట్టగా ప్రతిరోజు పలువురు దంపతులు పూజల సందర్భంగా పీటలపై కూర్చున్నారు. కోరిన కోరికలు తీరాలని అమ్మవారిని ప్రార్ధించారు. దేవీ నవరాత్రులతో ఊరువాడ కళకళలాడింది. ఈ వీధిలో చూసిన దుర్గామాత పూజలు, భజనలు వేద పండితుల మంత్రాల మధ్య వేడుకలు భక్తి శ్రద్ధాలతో నిర్వహించారు. కాగా సుదూర ప్రాంతాల్లో ఉంటున్న వారంతా స్వగ్రామాలకు దసరా సందర్భంగా చేరుకున్న సంగతి తెలిసిందే. పండుగ పూర్తవడంతో తిరిగి తమ తమ గ్రామాలకు, పట్టణాలకు ప్రయాణమయ్యారు. ఈ నెల 15న విద్యా సంస్థలు తిరిగి పునప్రారంభం కానున్నాయి. ఈక్రమంలో ఆదివారం నుండి తిరుగు ప్రయాణాలు ప్రారంభించారు. జాతీయ రహదారి 65 వాహనాల రద్దీతో మరొకసారి దర్శనమిస్తుంది. ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని ఏడు బస్‌డిపోల నుండి ప్రత్యేక బస్సులను తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు నడుపుతున్నారు. ప్రయాణికుల సౌకర్యం నిమిత్తం ఆర్టీసీ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. కోదాడ నుండి తిరుగు ప్రయాణంలో వాహనాల రద్దీ పెరిగింది. జాతీయ రహదారి 65పై ఉన్న రెండు టోల్గేట్‌ల వద్ద వాహనాలు బారులు తీరుతున్నాయి. తెలంగాణలో దసరా ప్రధాన పండుగ కావడంతో ప్రతి ఒక్కరూ తమ స్వగ్రామాలకు చేరుకొని కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులతో సంతోషంగా, ఆనందంగా దసరా పండుగ వేడుకలను జరుపుకొని తిరిగి తమ తమ ప్రదేశాలకు పయనమయ్యారు.

# దుర్గామాతకు ప్రత్యేక పూజలు, నిమజ్జనం

**-ప్రత్యేక పూజలో పాల్గొన్న కుంభం కీర్తి రెడ్డి**

భువనగిరి రూరల్ ప్రభాతవార్త:



పట్టణంలోని దుర్గామాత పూజలో భాగంగా ఆదివారం భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి కూతురు కుంభం కీర్తి రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. పట్టణ ప్రజలు దుర్గామాత దీవెనలతో సుఖ సంతోషాలతో, కలిసి మెలిసి ఉండాలని కోరినట్లు తెలిపారు. అనంతరం దుర్గమాత నిమర్జన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోతాంశెట్టి వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్, పోత్నాక్ ప్రమోద్ కుమార్, పాస్తుపుల సాయి కిరణ్, నాయకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సంప్రదాయసిద్ధంగా శమీ పూజ

**- భక్తులతో పోటెత్తిన ఆలయాలు**

**- ఉత్సాహంగా దసరా సంబరాలు**

*నేరేడుచర్ల అక్టోబర్ 13 ప్రభాతవార్త*

విజయదశమి పండగను నేరేడుచర్ల మున్సిపాల్టీ, మండలంలో అత్యంత భక్తి శ్రద్దలతో సంప్రదాయసిద్దంగా ఉత్సాహంగా జరుపుకున్నారు. స్థానిక విజయదుర్గ ఆలయం, శివాలయం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నర్సయ్యగూడెం తదితర ప్రాంతాల్లో జమ్మిచెట్టుకు పూజలు చేశారు. శ్రీవిజయదుర్గ ఆలయం, అన్నపూర్ణ విశ్వేశ్వర ఆలయంలో ఆలయ పూజారులు మొలుగు శ్రీనివాసచార్యులు, ఉగ్రదండి శివప్రసాదశర్మల ఆధ్వర్యంలో సాంప్రదాయసిద్దంగా వేదమంత్రాలతో జమ్మిచెట్టుకు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మొదట స్థానిక మున్సిపాల్టీ కార్యాలయం నుండి ప్రజా ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రముఖ వ్యాపార వేత్తలు, పుర ప్రముఖులు బాణసంచాతో, బ్యాండ్ మేళంతో ఊరేగింపుగా శ్రీవిజయదుర్గ ఆలయానికి చేరుకొని ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన జమ్మిచెట్టువద్దకు చేరుకోగా ఆలయ పూజారి మొలుగు శ్రీనివాసచార్యులు శమీపూజ చేయగా శమేశమే యతె పాపం శమే శత్రు వినాశనం అనే శ్లోకంతో కూడిన కరపత్రాన్ని జమ్మి చెట్టుకు సమర్పించారు. స్థానికులు, బంధువులు, మిత్రులు విజయదశమి పండుగ వచ్చిన అతిథులు జమ్మి పూజలో పాల్గొని ఆలయాలను దర్శించుకోవడంతో ఆలయాలన్నీ భక్తులతో పోటెత్తాయి. ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, వైస్ చైర్మన్ అలక సరిత సైదిరెడ్డి, ఎస్ఐ రవీందర్, ఆలయ కమిటి చైర్మన్‌లు కొణతం ఆదిరెడ్డి, రాచకొండ రామకోటేశ్వరరావు, మార్కెట్ కమిటి



వైస్ చైర్మన్ తాళ్ల సురేష్‌రెడ్డి, కౌన్సిలర్ రణపంగు నాగయ్య, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ నాగండ్ల శ్రీధర్, మాజీ సర్పంచ్‌లు కొణతం సత్యనారాయణరెడ్డి, ఆకారపు వెంకటేశ్వర్లు, మండల, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రాచకొండ రామ్మోహన్, పాల్వాయి రమేష్, సోమప్ప ఆలయ కమిటి మాజీ చైర్మన్ రాచకొండ శ్రీనివాసరావు, సిపిఎం జిల్లా కమిటి సభ్యుడు పారేపల్లి శేఖర్‌రావు, సిపిఐ జిల్లా కమిటి సభ్యుడు ధూళిపాల ధనుంజయనాయుడు, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాల వెంకటేశ్వర్లు, మాజీ గ్రంధాలయ అభివృద్ధి కమిటి చైర్మన్ కె.సూరిబాబు, స్థానిక ప్రముఖులు పులిజాల వెంకటరమణారావు, కొణతం సీతారాంరెడ్డి, కట్ట గణేష్‌రెడ్డి, వీరయ్య, రాములు, వెంకన్న, వెంకటరెడ్డి, కృష్ణారెడ్డి, జి.సైదిరెడ్డి, కె.సైదిరెడ్డి, గండా సత్యనారాయణ, సైదయ్య, సత్యనారాయణరెడ్డి, గోపాల్‌రెడ్డి, వెంకటరమణారెడ్డి, లచ్చిరెడ్డి, సైదులు, ప్రభాకర్‌రెడ్డి, జంగారావు, శ్రీనివాసరావు, అంజయ్య, శ్రీను, మల్లేశం , వేణుగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి రహిత సమాజానికి కృషి చేయాలి

తుర్కపల్లి ప్రభాతవార్త:



గంజాయి రహిత సమాజానికి కృషి చేయాలని యాదగిరిగుట్ట సీఐ కొండలరావు అన్నారు. ఆదివారం తుర్కపల్లి మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో యువకులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలో గంజాయి డ్రగ్స్ వ్యవహారాలు యువత వాటికి దూరంగా ఉండాలని అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులు అన్ని విధాలుగా అందుబాటులో ఉండి సహాయ సహకారాలు అందజేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై తక్యుద్దీన్, పోలీసులు పాల్గొన్నారు.

# వలిగొండలో నేత్రానంద దాయకంగా దసరా వేడుకలు

**-విద్యుత్ దీపకాంతుల ఎర్పాటు అదునాతన**

**-దుర్గామాత దర్శనానికి బారులు తీరిన మహిళలు**

**-రావణ దహన కార్యక్రమానికి భారీగా తరలివచ్చిన పట్టణ ప్రజలు**

వలిగొండ ప్రభాతవార్త:

చిన్న పెద్ద తారతమ్యం లేకుండా ఆనందంగా జరుపుకునే పండుగ దసరా పండుగ. త్రిమూర్తులకు శక్తి ప్రదాత త్రిలోకేశ్వరి సకల బీష్ట ప్రచాయినీ దుర్గామాత దుష్ట శిక్షణ చేసిన రోజే విజయదశమి. దసరా రోజు కొత్త పనులు ప్రారంభిస్తే శుభం కలుగుతుందని ప్రదీతి. దసరా రోజున జమ్మివృక్ష(శమవృక్షం)నికి పూజ చేసి ఆకును బంగారంగా అందించి శుభాకాంక్షలు తెలియజేయడం ఆనవాయితీ. పట్టణంలో శివాజీ యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన దుర్గామాతను దర్శించుకునేందుకు సాయంత్రం భక్తులు బారులు తీరారు. రావణ దహణ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా ఎర్పాటు చేశారు. ఈ ఏడాది మాత్రం రావణ దహణ కార్యక్రమాన్ని అదునాతన విద్యుత్ పకాంతులు ఏర్పాటు చేసి తిలకించేందుకు ఏర్పాట్లు చేయగా స్థానిక భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి రిమోట్ సహాయంతో రావణ దహనం చేశారు. అదేవిధంగా మండలంలోని వివిధ గ్రామాలలో నెలకొల్పిన దుర్గామాత శిఖిరాల వద్ద భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దర్శించుకున్నారు. మండలంలో ప్రతి గ్రామంలో ప్రశాంత వాతావరణంలో దసరా వేడుకలు జరుపుకున్నారు.

